**విలేఖరులు కావలెను**

పత్రికా రంగం లో సరికొత్త సంచలనం..
మా జన సముద్రం..
ప్రతి అక్షరం జనం కోసం మా నినాదం..
అనుక్షణం ప్రజా ప్రయోజనమే మరియు సంక్షేమమే లక్ష్యంగా ముందుకు సాగనున్న మా పత్రిక లో పనిచేయుటకు ఆంధ్రప్రదేశ్ మరియు తెలంగాణ జిల్లాలు,మండలాల వారీగా విలేఖరులు కావలెను..సామాజిక స్పృహ,వార్తల సేకరణ పట్ల మక్కువ.. నిజాయితీ ఇవే మా విలేఖరులకు ఉండవలసిన ముఖ్య అర్హతలు..!
సంప్రదించండి.. 9494184136



RNI NO:APTEL16151

నిరంతర వార్తా ప్రవాహం

# జనసముద్రం న్యూస్

ప్రతి అక్షరం జనం కోసం

Save Farmers

JANASAMUDRAM.COM

సంపుటి: 03 | సంచిక : 226 | మంగళవారం, మార్చి 18, 2025 | ఎడిటర్: వేణుగోపాల్ రెడ్డి | పేజీలు : 8 | వెల: రూ.2


## వైసీపీ సభ్యులు ఆరోపణలుచేసి పారిపోతున్నారు: నారా లోకేశ్



- సభా సమావేశాల నుంచి నేడు వైసీపీ సభ్యుల వాకౌట్
- బయట ఉన్న వైసీపీ సభ్యులను మార్షల్స్ సాయంతో లోపలికి తీసుకురావాలన్న లోకేశ్
- చైర్మన్‌కు ఆ అధికారం ఉందని వెల్లడి

## కొత్తగా 37 మద్యం బ్రాండ్లు

- రాష్ట్రంలో మద్యం సరఫరా చేసేందుకు కంపెనీల ఆసక్తి
- ఊహించిన దానికన్నా ఎక్కువ స్పందన..
- ఆసక్తి వ్యక్తీకరించిన 15 విదేశీ బ్రాండ్లు
- 15 దేశీయ లిక్కర్.. ఏడు బీర్ బ్రాండ్లు కూడా
- మరో నెలలో అంగీకార ఒప్పందం కుదుర్చుకోనున్న బేవరేజెస్ కార్పొరేషన్



# బీసీ బిల్లులు ఏకగ్రీవం: సీఎం రేవంత్

- విద్య, ఉద్యోగాల్లో.. స్థానిక సంస్థల్లో 42% రిజర్వేషన్లు కల్పించే 2 బిల్లులకు అసెంబ్లీ ఆమోదం
- బీసీలకు రిజర్వేషన్ల చట్టబద్ధత కోసం ప్రధాని మోదీని కలుద్దాం: సీఎం రేవంత్
- ఫిబ్రవరి 4న సామాజిక న్యాయ దినోత్సవంగా పాటిద్దామని వెల్లడి
- ఆమోదం వచ్చేలా శాస్త్రీయంగా రూపొందించాం: డిప్యూటీ సీఎం భట్టి
- తమిళనాడు తరహాలో రిజర్వేషన్లు సాధించుకుందాం: మంత్రి పొన్నం ప్రభాకర్
- న్యాయపరమైన చిక్కులకు అవకాశం: వివేకానంద



హైదరాబాద్: రాష్ట్రంలో బీసీలకు 42శాతం రిజర్వేషన్లు కల్పిస్తూ ప్రభుత్వం ప్రవేశపెట్టిన రెండు బిల్లులను సోమవారం శాసనసభ ఏకగ్రీవంగా ఆమోదించింది. విద్య, ఉద్యోగాల్లో రిజర్వేషన్లకు సంబంధించి ఒక బిల్లు, స్థానిక సంస్థల ఎన్నికల్లో రిజర్వేషన్లకు సంబంధించి మరో బిల్లు ఆమోదం పొందాయి. అనంతరం అసెంబ్లీ మంగళవారానికి వాయిదా పడింది. సోమవారం ఉదయం బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్.. ఈ రెండు బీసీ బిల్లులను శాసనసభలో ప్రవేశపెట్టారు. ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్, బీఆర్ఎస్ నుంచి మాజీ మంత్రి గంగుల కమలాకర్ బీసీ రిజర్వేషన్ల ఆవశ్యకతను వివరించారు. తర్వాత సాయంత్రం వరకు కూడా బీసీ రిజర్వేషన్ల బిల్లులపై శాసనసభలో సుదీర్ఘ చర్చ జరిగింది.


**ఫిబ్రవరి 4న సామాజిక న్యాయ దినోత్సవంగా జరుపుదాం..**

బీసీ బిల్లులపై చర్చ అనంతరం సీఎం రేవంత్‌రెడ్డి మాట్లాడారు. “బీసీలకు 42 శాతం రిజర్వేషన్ కల్పించాలన్నది కాంగ్రెస్ పార్టీ ఎజెండా. బీసీలకు 37శాతం రిజర్వేషన్ కల్పించే బిల్లును గతంలో అసెంబ్లీ ఆమోదించింది. దానికి సంబంధించిన తీర్మానం రాష్ట్రపతి వద్ద

(మిగతా 2వ పేజీలో)

# అందులో ఒక శాతం నా భాగస్వామ్యం ఉన్నందుకు గర్విస్తున్నా: సీఎం చంద్రబాబు

- కొనసాగుతున్న ఏపీ అసెంబ్లీ సమావేశాలు
- నేడు సభలో స్వర్ణాంధ్ర విజన్ పై లఘు చర్చ
- 10 సూత్రాల ఆధారంగా విజన్ అమలు చేస్తున్నామన్న చంద్రబాబు



స్వర్ణాంధ్ర విజన్-2047 డాక్యుమెంట్ పై నేడు ఏపీ అసెంబ్లీలో స్వల్పకాలిక చర్చ చేపట్టారు. ఈ సందర్భంగా సీఎం చంద్రబాబు మాట్లాడుతూ, 10 సూత్రాలు నిర్దేశించుకుని స్వర్ణాంధ్ర విజన్ వైపు అడుగులేస్తున్నామని చెప్పారు. తెలుగు బిడ్డ పీవీ నరసింహారావు సంస్కరణలతో దేశం అభివృద్ధి బాటలో ముందుకు పోతోందని... ఈ సంస్కరణల్లో ఒక శాతం నా భాగస్వామ్యం ఉన్నందుకు గర్విస్తున్నానని చంద్రబాబు తెలిపారు. 2047 నాటికి ప్రపంచవ్యాప్తంగా భారతీయులు నెంబర్ వన్ గా నిలుస్తారని ధీమా వ్యక్తం చేశారు. దేశానికి స్వాతంత్ర్యం వచ్చి అప్పటికి వందేళ్లు పూర్తవుతాయని పేర్కొన్నారు. పేదరికం లేని సమాజం, టెక్నాలజీ, పీ4 వంటి అంశాలను విజన్ డాక్యుమెంట్ లో పొందుపరిచామని తెలిపారు. రాష్ట్రం, జిల్లా, నియోజకవర్గం, మున్సిపాలిటీ, మండలాల వారీగా విజన్ ప్రణాళిక సిద్ధమైందని అన్నారు. సచివాలయం యూనిట్ గా తీసుకుని ప్రణాళిక అమలు చేసేలా కార్యాచరణ రూపొందిస్తున్నట్లు సీఎం చంద్రబాబు వెల్లడించారు. ప్రజల సామాజిక ఆర్థిక పరిస్థితులు ఎలా ఉన్నాయో అంచనాలు రూపొందిస్తామని తెలిపారు. ప్రజలే ఆస్తిగా నియోజకవర్గాల ప్రోగ్రెసివ్ విజన్ రూపొందించామని చెప్పారు. ప్రతి కుటుంబానికి సామాజిక భద్రత కల్పించాల్సి ఉందని పేర్కొన్నారు. కుటుంబ జీవన ప్రమాణాలు పెరిగేలా ఆర్థిక స్వావలంబన దిశగా కృషి చేస్తున్నట్లు

(మిగతా 2వ పేజీలో)



## తెలుగు వర్సిటీకి సురవరం ప్రతాప్‌రెడ్డి పేరు

- ప్రభుత్వం ప్రవేశపెట్టిన బిల్లుకు శాసనసభ ఆమోదం
- పరిపాలనలో గందరగోళం తొలగించేందుకే అన్న సీఎం
- చర్లపల్లి రైల్వే టెర్మినల్‌కు పొట్టి శ్రీరాములు పేరు ప్రతిపాదన
- వ్యతిరేకించిన బీజేపీ..
- ఓయూకు సురవరం పేరు పెట్టాలని సూచన

## మాకు చాలా విషయాలు తెలుసు... వాస్తవాలు చెబితే రేవంత్ రెడ్డికి ఇబ్బందులు తప్పవు: కేటీఆర్

- బీజేపీ నేతలతో రహస్య సమావేశాలను ఎందుకు ఖండించడం లేదని ప్రశ్న
- రాజాసింగ్‌పై చర్యలు తీసుకోవాలని డిమాండ్
- రేవంత్ రెడ్డి బడ్జెట్ కంటే ముందే నేరాన్ని అంగీకరించి అప్రూవర్‌గా మారాడని వ్యాఖ్య

“మాకు చాలా విషయాలు తెలుసు. మేం వాస్తవాలు చెబితే ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి ఇబ్బందులు తప్పవు” అని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ అన్నారు. బీజేపీ నేతలతో రహస్య సమావేశాలను ఆయన ఎందుకు ఖండించడం లేదని ప్రశ్నించారు. రహస్య భేటీలు అవాస్తవమైతే ఆ పార్టీ ఎమ్మెల్యే రాజాసింగ్‌పై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. తెలంగాణ ప్రభుత్వానికి రూ. 70 వేల కోట్ల ఆదాయం తగ్గిందని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అంగీకరించారని వెల్లడించారు. ఇంతకంటే రాష్ట్రానికి ఘోర అవమానం మరొకటి ఉండదని ఆయన అన్నారు. రేవంత్ రెడ్డి బడ్జెట్ కంటే ముందే నేరాన్ని అంగీకరించి అప్రూవర్‌గా మారారని అన్నారు. తద్వారా రాష్ట్ర ప్రభుత్వం



(మిగతా 2వ పేజీలో)



## 19న దేవన్నపేట పంప్‌హౌస్ ప్రారంభం

ఒక మోటార్‌ను ఆన్ చేయనున్న మంత్రి ఉత్తమ్

# కొత్తగా 37 మద్యం బ్రాండ్లు



హైదరాబాద్: తెలంగాణ లిక్కర్ మార్కెట్‌లోకి అతిత్వరలో కొత్త మద్యం బ్రాండ్లు అందుబాటులోకి రానున్నాయి. ఒకటి కాదు..రెండు కాదు..ఏకంగా 37 మద్యం బ్రాండ్లు ఇందుకోసం ముందుకొచ్చాయి. మద్యం సరఫరా కోసం గతనెల 23న బేవరేజెస్ కార్పొరేషన్ కొత్త సరఫరాదారుల నుంచి దరఖాస్తులు కోరుతూ ఆసక్తి వ్యక్తీకరణ నోటిఫికేషన్ జారీ చేసిన విషయం తెలిసిందే. ఇప్పటికే దేశంలో తయారయ్యే మద్యం బ్రాండ్లలో 95 శాతం కార్పొరేషన్‌తో రిజిస్టర్ అయిన నేపథ్యంలో 10లోపు బ్రాండ్లు ముందుకొస్తాయని ఎక్సైజ్ వర్గాలు భావించాయి. అయితే ఊహించని స్పందన లభించింది. గడువు ముగిసే సమయానికి ఏకంగా 37 బ్రాండ్లు దరఖాస్తు చేసుకున్నాయి. ఇందులో 15 విదేశీ మద్యం బ్రాండ్లు కాగా, మరో 15 దేశీయ మద్యం, ఏడు దరఖాస్తులు బీర్ల సరఫరాకు వచ్చినట్టు తెలుస్తోంది. నోటిఫికేషన్ లేకుండానే కొత్త బ్రాండ్ల సరఫరా కోసం అనుమతినిచ్చారంటూ వివాదాస్పద జాబితాలోకెక్కిన సోం డిస్టలరీస్ కూడా ఈ జాబితాలో ఉందని, బీర్‌తోపాటు లిక్కర్ సరఫరా కోసం ఈ సంస్థ దరఖాస్తు పెట్టిందని సమాచారం.

**ఆచితూచి.. అన్నీ సరిచూసి..**

వచ్చిన దరఖాస్తులను అన్ని కోణాల్లో పరిశీలించిన తర్వాతే మద్యం సరఫరాకు అంగీకార ఒప్పందం కుదుర్చుకుంటామని ఎక్సైజ్ వర్గాలు చెబుతున్నాయి. ఆయా సంస్థల ట్రాక్ రికార్డును పరిశీలించడంతోపాటు ఎంత ధరకు కోట్ చేసింది? ఆ బ్రాండు మద్యానికి ఇతర రాష్ట్రాలు ఎంత చెల్లిస్తున్నాయి? ఏ కేటగిరీలో ఆ బ్రాండు ఉంది? ఆ కేటగిరీకి మన రాష్ట్రంలో చెల్లిస్తున్న ధర ఎంత? ఒకవేళ సంస్థ కోట్ చేసిన ధరకు, ప్రభుత్వ ధరకు తేడా ఉంటే ఏం చేయాలి? ధరల నిర్ధారణ కమిటీకి ప్రతిపాదించాలా లేదా? అనే అంశాలను పరిశీలించిన తర్వాతే నిర్ణయం తీసుకుంటారని ఆ శాఖ ఉన్నతాధికారి ఒకరు వెల్లడించారు. ఈ ప్రక్రియ ముగిసేందుకు కనీసం మరో నెల రోజుల సమయం పడుతుందన్నారు.

**ఆ ధర పెంచితే.. మద్యం ధర పెంపు?**

కొత్త బ్రాండ్ల సరఫరాకు ఒప్పందాలు చేసుకునే సమయంలోనే మద్యం బేసిక్ ధరలను కూడా పెంచే ఆలోచనలో ప్రభుత్వం ఉన్నట్టు తెలిసింది. ఇప్పటికే బీర్ల బేసిక్ ధరను పెంచిన విషయం తెలిసిందే. అయితే లిక్కర్ బేసిక్ ధరలను మాత్రం సవరించలేదు. ప్రస్తుతం లిక్కర్ కేస్ బేసిక్ ధర ఐదు స్లాబుల్లో (రూ.565, 700, 1000, 2000, 2000 కంటే ఎక్కువ చొప్పున) ఉంది. ఈ బేసిక్ ధరను కూడా కేస్‌కు రూ.85 చొప్పున పెంచే ఆలోచన ఉన్నట్టు తెలుస్తోంది. బీర్ల బేసిక్ ధర పెంచే సమయంలో బహిరంగ మార్కెట్‌లో బీర్ల ధరలను కూడా ఎక్సైజ్ శాఖ సవరించింది. అదే క్రమంలో లిక్కర్ బేసిక్ ధరలను పెంచాల్సి వస్తే మద్యం ధరలు కూడా పెరగొచ్చు. అయితే, లిక్కర్ ధరలు పెంచాలా వద్దా అన్నది రాష్ట్ర ప్రభుత్వ బడ్జెట్ అంచనాలను బట్టి ఉండొచ్చు. ప్రస్తుత బడ్జెట్‌లో ఎక్%వీ%్సజ్ శాఖ ద్వారా రూ.25 వేల కోట్ల ఆదాయాన్ని ప్రభుత్వం అంచనా వేయగా, వచ్చే బడ్జెట్‌లో రూ.30 వేల కోట్ల వరకు వెళితే మాత్రం లిక్కర్ ధరలు పెంచక తప్పదనే అభిప్రాయం ఎక్%వీ%్సజ్ వర్గాల్లో వ్యక్తమవుతోంది.

# వైసీపీ సభ్యులు ఆరోపణలుచేసి పారిపోతున్నారు: నారా లోకేశ్



వైసీపీ హయాంలో టీడీపీ నాయకులపై అక్రమ కేసులు పెట్టి జైలుకు పంపేందుకు ప్రయత్నించారని మంత్రి నారా లోకేశ్ ఆరోపించారు. ఇప్పుడు ఆ అంశంపై సభలో చర్చలో పాల్గొనకుండా, వైసీపీ సభ్యులు ఆరోపణలు చేసి పారిపోతున్నారని ధ్వజమెత్తారు. శాసనమండలిలో 2019-24 మధ్య అవినీతి, అక్రమాలపై చర్చను నిరసిస్తూ వైసీపీ సభ్యులు వాకౌట్ చేశారు. దీనిపై మంత్రి లోకేశ్ స్పందించారు. "సభా సమావేశాల అజెండా బీఏసీ నిర్ణయిస్తుంది. అందరూ చర్చించి నిర్ణయం తీసుకున్నారు. 2019-24 మధ్య జరిగిన అవినీతి, అక్రమాలు, కుంభకోణాల అంశంపై చర్చకు అనుమతిస్తూ మండలి ఛైర్మన్ ఆదేశాలు జారీచేశారు. బీఏసీలో వైసీపీ సభ్యులు అంగీకరించారు. చర్చలో వైసీపీ సభ్యులు 2014-19 మధ్య జరిగిన పాలనపై ఆరోపణలు చేసి.. ఇప్పుడు సమాధానం ఇస్తుండగా వాకౌట్ చేస్తున్నారు. వైసీపీ సభ్యులు ఆరోపణలు చేసి పారిపోతారు. సమాధానానికి సమయం ఇవ్వరు. మేం సమాధానం ఇచ్చే సమయంలో సభలో ఉండరు. ఇది మొదటిసారి కాదు... పదేపదే ఈ విధంగా చేస్తున్నారు. గతంలో మార్షల్స్ ను పెట్టి సభను నడిపించిన పరిస్థితి చూశాం. ఇప్పుడు మార్షల్స్ ను పెట్టి బయట ఉన్న సభ్యులను సభకు తీసుకురావాలని ఛైర్మన్ ను కోరుతున్నాం. ఆ అధికారం ఛైర్మన్ కు ఉంది. 2014-19 మధ్య పాలనపై వైసీపీ సభ్యులు మాట్లాడారు. అధికారంలోకి వచ్చిన తర్వాత ఎలాంటి కేసులు పెట్టారో చూశాం. చేయని తప్పునకు చంద్రబాబు గారిని 53 రోజుల పాటు జైల్లో పెట్టారు. మొదట రూ.3వేల కోట్ల కుంభకోణం అన్నారు, తర్వాత రూ.300 కోట్లని, తర్వాత రూ.27 కోట్లు అని అన్నారు. చేయని తప్పునకు జైలుకు పంపారు. అచ్చెన్నాయుడు గారిని, ధూళిపాళ్ల నరేంద్ర గారిని, కొల్లు రవీంద్ర గారిని, నారాయణ గారిని.. అందరినీ ఇబ్బంది పెట్టారు. చర్చకు మేం సిద్ధంగా ఉన్నాం. ఇవన్నీ బయటపడతాయని భయపడుతున్నారా? ఆరోపణలు చేసి పారిపోతున్నారు. అడ్డగోలుగా వ్యవహరిస్తున్నారు. మా నాయకులు చేయని తప్పులకు అక్రమ కేసులు పెట్టి జైలుకు పంపేందుకు యత్నించారు. ఆ కేసులపై చర్చించాలి. నాపైనా 23 కేసులు పెట్టారు. ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ కేసు పెట్టారు. హత్నాయత్నం కేసు పెట్టారు. చర్చకు లేకుండా పారిపోయారు. ఇది సరికాదు" అని నారా లోకేశ్ స్పష్టం చేశారు.

# బీసీ బిల్లులు ఏకగ్రీవం: సీఎం రేవంత్

పెండింగ్‌లో ఉంది. సాంకేతిక కారణాల రీత్యా గతంలో చేసిన తీర్మానం ఉపసంహరించుకుని, కొత్తగా అసెంబ్లీ తీర్మానం చేసింది. బిల్లుకు మద్దతు ఇచ్చిన పక్షాలకు ధన్యవాదాలు తెలుపుతున్నాం. కేంద్రంలో అధికారంలోకి వస్తే దీన్ని అమలు చేస్తామని మా నేత రాహుల్ గాంధీ హామీ ఇచ్చారు. ఆ దిశగానే రాష్ట్ర ప్రభుత్వం చిత్తశుద్ధితో బీసీలకు 42 శాతం రిజర్వేషన్ కోసం అడుగులు వేస్తోంది" అని పేర్కొన్నారు. రాష్ట్రంలో వెనుకబడిన వర్గాలకు 42 శాతం రిజర్వేషన్లు సాధించే వరకు విశ్రమించబోనని చెప్పారు. ఫిబ్రవరి 4వ తేదీని సామాజిక న్యాయ దినోత్సవంగా జరుపుదామన్నారు.

**ఏకాభిప్రాయంతో వెళదాం.. నాయకత్వం వహిస్తా..**

బీసీల లెక్క తెలియకపోవడం వల్లే రిజర్వేషన్లపై గతంలో సుప్రీంకోర్టు అభ్యంతరం తెలిపిందని సీఎం రేవంత్ గుర్తు చేశారు. దీన్ని దృష్టిలో ఉంచుకునే రాష్ట్రం కులగణన సర్వే చేపట్టామన్నారు. "బీసీలకు రిజర్వేషన్ కల్పించే బిల్లును చట్టం చేసేలా కేంద్రంపై అన్ని పక్షాలు ఒత్తిడి పెంచాలి. దీనిపై తెలంగాణ సమాజం ఏకాభిప్రాయంతో ఉందనే సందేశాన్ని కేంద్రానికి పంపాలి. బీసీ రిజర్వేషన్ సాధనకు నేను నాయకత్వం వహిస్తా. సభా నాయకుడిగా హామీ ఇస్తున్నా. అఖిలపక్ష నాయకులంతా సమైక్యంగా ఢిల్లీకి వెళ్లి ప్రధాన మంత్రిని కలుద్దాం. ప్రధాని మోదీ అపాయింట్‌మెంట్ తీసుకొచ్చే బాధ్యత కేంద్ర మంత్రులు కిషన్‌రెడ్డి, బండి సంజయ్ తీసుకోవాలి. మేం రాహుల్ గాంధీని కలసి పార్లమెంట్లో ఈ అంశాన్ని ప్రస్తావించాలని కోరుతాం. ఆయనను కలిసే బాధ్యత, ఈ అంశాన్ని పార్లమెంట్‌లో ప్రస్తావించేలా చేసే బాధ్యతను పీసీసీ అధ్యక్షుడు మహేశ్‌కుమార్ గౌడ్‌కు అప్పగిస్తాం.." అని సీఎం రేవంత్ చెప్పారు. బీసీ బిల్లు పార్లమెంట్‌లో ఆమోదం పొందేలా చేసే బాధ్యత ప్రతి పార్టీపైనా ఉందన్నారు.

**చట్టబద్ధత లభించేలా శాస్త్రీయంగా చేశాం: భట్టి విక్రమార్క**

బీసీలకు 42శాతం రిజర్వేషన్లు కల్పించే బిల్లుపై రాష్ట్ర ప్రభుత్వం ఏడాది పాటు కసరత్తు చేసిందని డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క తెలిపారు. రాహుల్ గాంధీ ఇచ్చిన హామీ ప్రకారం.. రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం కులగణన సర్వే చేపట్టిందన్నారు. శాస్త్రీయంగా, పకడ్బందీగా 50రోజుల్లో దీనిని పూర్తి చేశామని చెప్పారు. "దేశంలో కులగణన శాస్త్రీయంగా జరిగిందంటే అది ఒక తెలంగాణ రాష్ట్రంలోనే.. భవిష్యత్తులో ఇతర రాష్ట్రాలు కులగణన చేయాల్సిన సమయంలో మనం చేసిన సర్వేను మోడల్‌గా తీసుకునేంత శాస్త్రీయంగా చేయించాం. గతంలో కేంద్రానికి పంపిన అనేక తీర్మానాలు శాస్త్రీయంగా లేకపోవడం వల్ల కోర్టుల్లో వీగిపోయేవి. అలాంటి అనుభవాలను దృష్టిలో పెట్టుకొని శాస్త్రీయంగా సర్వే చేయించి, అసెంబ్లీలో తీర్మానం చేశాం.." అని భట్టి వివరించారు. కుల గణనలో బీసీలు 50.36 శాతం ఉన్నట్టు తేలిందని.. దీని ఆధారంగా బీసీలకు 42శాతం రిజర్వేషన్ అమలు కోసం సభలో తీర్మానం పెట్టామన్నారు. తెలంగాణలో కులగణన జరిగినట్టే దేశవ్యాప్తంగా జరగాలని కోరుకుంటున్నట్టు తెలిపారు.

**తమిళనాడు తరహాలో రిజర్వేషన్లు సాధించుకుందాం: పొన్నం ప్రభాకర్**

తమిళనాడులో మొత్తం 68శాతం రిజర్వేషన్లు అమలవుతున్నాయని.. 50శాతం రిజర్వేషన్లు మించకూడదన్న నిబంధన కూడా ఈడబ్ల్యూఎస్‌కు 10శాతం రిజర్వేషన్లతో తొలగిపోయిందని మంత్రి పొన్నం ప్రభాకర్ చెప్పారు. తమిళనాడు స్ఫూర్తితో రిజర్వేషన్లు సాధించుకుందామన్నారు. 42శాతం బీసీ రిజర్వేషన్లకు కేంద్ర ప్రభుత్వం ఆమోదం తెలుపుతుందన్న నమ్మకం ఉందని తెలిపారు. బీసీ రిజర్వేషన్లపై తెలంగాణ రాజకీయ పార్టీలన్నీ ఒకేతాటిపై ఉన్నాయన్న సంకేతం పంపిద్దామని.. ఎవరేం చేశారన్నది మరోసారి చర్చించుకుందామని చెప్పారు. బీసీ బిల్లుపై చర్చించేందుకు ప్రధాని అపాయింట్‌మెంట్ ఇప్పించే బాధ్యతను బీజేపీ నేతలు తీసుకోవాలన్నారు. బీజేపీకి ఇది శీలపరీక్ష లాంటిదని, ఆ పార్టీ వ్యాపారుల పార్టీనా, బీసీల పార్టీనా తేలిపోతుందని పేర్కొన్నారు.

**న్యాయపరమైన చిక్కులకు అవకాశం: కేపీ వివేకానంద**

కాంగ్రెస్ ప్రభుత్వం తీసుకువచ్చిన 42శాతం బీసీ రిజర్వేషన్ల బిల్లుకు న్యాయపరమైన చిక్కులు వచ్చే అవకాశం ఉందని బీఆర్ఎస్ సభ్యుడు కేపీ వివేకానంద పేర్కొన్నారు. బీసీ కమిషన్, డెడికేటెడ్ కమిషన్‌ల పేర్లతో శాస్త్రీయత లేకుండా బీసీ రిజర్వేషన్లను నిర్ధారిస్తూ తీసుకున్న నిర్ణయాన్ని ఎవరైనా కోర్టుల్లో సవాల్ చేసే అవకాశం ఉందని.. బీజేపీ కేంద్ర మంత్రులు కూడా అదే చెప్తున్నారని తెలిపారు. ఒక పద్ధతి ప్రకారం రిజర్వేషన్ల పెంపు ప్రక్రియ జరగాల్సి ఉండగా.. అందుకు భిన్నంగా జరిపారని పేర్కొన్నారు. అయితే వివేకానంద చెప్పిన అంశాలపై మంత్రులు పొన్నం ప్రభాకర్, సీతక్క అభ్యంతరం తెలిపారు. కేంద్రం ఎలాంటి అడ్డంకులు లేకుండా బీసీ బిల్లును ఆమోదిస్తుందని చెప్పారు. ఇందుకోసం అఖిలపక్షాన్ని ఢిల్లీకి తీసుకెళ్లి ప్రధానిని కలుస్తామన్నారు. ఇక బీసీ రిజర్వేషన్ల బిల్లుపై కాంగ్రెస్ సభ్యులు బీర్ల అయిలయ్య, వాకిటి శ్రీహరి, మక్కాన్‌సింగ్ రాజ్ ఠాకూర్ కూడా ప్రసంగించారు.

**స్వీట్లు తినిపించుకున్న మంత్రి, ఎమ్మెల్యేలు**

బీసీ బిల్లులకు శాసనసభ ఆమోదం పొందడం మంత్రి పొన్నం ప్రభాకర్, బీసీ ఎమ్మెల్యేలు హర్షం వ్యక్తం చేశారు. ఈ మేరకు అసెంబ్లీ మీడియా పాయింట్‌లో మంత్రి, బీసీ ఎమ్మెల్యేలు స్వీట్లు తినిపించుకున్నారు.



## మాకు చాలా విషయాలు తెలుసు... వాస్తవాలు చెబితే రేవంత్ రెడ్డికి ఇబ్బందులు తప్పవు: కేటీఆర్

పూర్తి అట్టర్ ఫ్లాప్ అని అంగీకరించినట్లేనని వ్యాఖ్యానించారు. రాష్ట్ర ఆర్థిక వ్యవస్థ చిన్నాభిన్నం కావడానికి ముఖ్యమంత్రి అవలంబిస్తోన్న విధానాలే కారణమని ఆయన అన్నారు. కేసీఆర్ మీద ద్వేషంతో కాళేశ్వరం ప్రాజెక్టును బంద్ పెట్టి సాగును నాశనం చేశారని మండిపడ్డారు. ఫార్ములా ఈ-రేస్ వద్దని చెప్పిన ముఖ్యమంత్రి నగరంలో అందాల పోటీల నిర్వహణతో ఏం సాధిస్తారని ప్రశ్నించారు. అందాల పోటీలకు రూ. 2 వేల కోట్లు ఖర్చు చేసే బదులు మహిళలకు రూ. 2,500 చొప్పున ఇవ్వాలని సూచించారు. ఈ రేస్ వ్యవహారంలో తాను ఎలాంటి తప్పు చేయలేదని, తాము అధికారంలోకి వచ్చాక మళ్లీ కేసును విచారిస్తామని అన్నారు.



## 19న దేవన్నపేట పంప్‌హౌస్ ప్రారంభం

### ఒక మోటార్‌ను ఆన్ చేయనున్న మంత్రి ఉత్తమ్

హైదరాబాద్: దేవాదుల ఎత్తిపోతల పథకం మూడో దశ లో భాగంగా దేవన్న పేటలో పంప్‌హౌస్ నిర్మించారు. ఆపంప్‌హౌస్‌లోని ఒక మోటార్‌ను రాష్ట్ర నీటి పారుదల శాఖ మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి బుధవారం ఆన్ చేసి యాసంగి పంటలకు నీటిని విడుదల చేయనున్నారు. మూడు మోటార్లు పంప్‌హౌస్‌లో ఉండగా, ఒక్కో మోటార్ 600 క్యూసెక్కుల నీటిని ఎత్తిపోసే సామర్థ్యాన్ని కలిగి ఉంది. దేవాదుల ప్రాజెక్టు నిర్వహణ, పర్యవేక్షణ పనులు చూసే కాంట్రాక్టర్‌కు పెండింగ్ బిల్లులు చెల్లించకపోవడంతో అక్కడ పనిచేసే సిబ్బంది జీతాల కోసం 24 రోజులపాటు సమ్మె నిర్వహించారు. దీంతో అప్పట్లో దేవాదుల ప్రాజెక్టు కింద రిజ ర్వాయర్లకు నీటి పంపింగ్ నిలిచిపోయింది. ప్రస్తుతం సమ్మక్కసాగర్ నుంచి దేవాదుల ప్రాజెక్టు కింద నీటిని ఎత్తిపోస్తుండగా, సమ్మక్కసాగర్‌లో 2.5 టీఎంసీల నిల్వలు మిగి లాయి. రోజూ 1,500 క్యూసెక్కుల ప్రవాహం సమ్మక్కసాగర్‌కు వస్తోంది. దేవన్నపేటలోని మూడు మోటార్లను సిద్ధం చేస్తే రోజూ 1,600 క్యూసెక్కులను ఎత్తిపోసేందుకు అవకాశం ఉంటుంది. దేవాదుల ప్రాజెక్టు కింద 5 లక్షల ఎకరాల ఆయకట్టు ఉండగా, యాసంగిలో 1.9 లక్షల ఎకరాలకు సాగునీరు అందిస్తున్నారు.

## అందులో ఒక శాతం నా భాగస్వామ్యం ఉన్నందుకు గర్విస్తున్నా: సీఎం చంద్రబాబు

వివరించారు. చేపలు ఇవ్వడం కాదు... చేపలు పట్టేలా ప్రోత్సహించడమే తమ లక్ష్యం, తమ ప్రభుత్వ విధానమని చంద్రబాబు ఉద్ఘాటించారు. ప్రతి కుటుంబానికి నివాస స్థలం, ఇల్లు, మౌలిక సదుపాయాల కల్పనే లక్ష్యమని అన్నారు. సురక్షిత నీరు, గ్యాస్ కనెక్షన్ ఇలా అన్ని సౌకర్యాలు అందడమే లక్ష్యం అని వివరించారు. రానున్న రోజుల్లో సోలార్, విండ్, పంప్డ్ స్టోరేజి విద్యుదుత్పత్తి రంగాలు గేమ్ చేంజర్ లా మారతాయని స్పష్టం చేశారు. సంపద సృష్టికి తమ ప్రభుత్వం చర్యలు తీసుకుంటోందని, పరిశ్రమలు తీసుకురావడమే బాధ్యతగా ఎమ్మెల్యేలు పనిచేయాలని చంద్రబాబు సూచించారు. గత ప్రభుత్వం తరహాలో పరిశ్రమలను తరిమేయొద్దని అన్నారు. గత ప్రభుత్వ ఐదేళ్ల పాలనలో ధ్వంసమైన రాష్ట్రాన్ని మళ్లీ ట్రాక్ లో పెట్టగలిగామని, ఇలాంటి సమయంలో దూరదృష్టితో ఆలోచించి ప్రణాళికలు రూపొందించుకోవాలని పేర్కొన్నారు. 1990లోనే సమైక్యాంధ్ర ప్రదేశ్ కోసం విజన్ 2020 తీసుకొచ్చామని, చెప్పిన దానికంటే ఎక్కువ ప్రయోజనమే ఉమ్మడి రాష్ట్రానికి కలిగిందని వెల్లడించారు. ప్రధాని మోదీ వికసిత భారత్-2047ని అమలు చేస్తున్నారని, మనం స్వర్ణాంధ్ర విజన్-2047ని అమలు చేస్తున్నామని చెప్పారు. ఎమ్మెల్యేలను భాగస్వాములుగా చేస్తూ నియోజకవర్గ విజన్ డాక్యుమెంట్లకు రూపకల్పన చేస్తున్నట్టు వివరించారు. 2047 నాటికి ఏపీ 2.4 ట్రిలియన్ డాలర్ల ఎకానమీగా మారడమే లక్ష్యమని, తలసరి ఆదాయం రూ.55 లక్షలు సాధించేలా విజన్ డాక్యుమెంట్ సిద్ధం చేశామని అన్నారు. ప్రస్తుత ఆర్థిక సంవత్సరంలో 17.11 శాతం మేర వృద్ధి రేటు సాధించేలా లక్ష్యం నిర్దేశించుకున్నట్టు చంద్రబాబు వెల్లడించారు. రాయలసీమ రాళ్ల సీమగా మారిపోతుందనుకున్నారని, కానీ రాయలసీమ రతనాల సీమగా మారడం ఖాయమని అన్నారు. ఆర్థిక వ్యవస్థలో అనంతపురం ఐదోస్థానానికి వచ్చిందని వివరించారు.

## తెలుగు వర్సిటీకి సురవరం ప్రతాప్‌రెడ్డి పేరు

**ప్రభుత్వం ప్రవేశపెట్టిన బిల్లుకు శాసనసభ ఆమోదం**

**పరిపాలనలో గందరగోళం తొలగించేందుకే అన్న సీఎం**

**చర్లపల్లి రైల్వే టెర్మినల్‌కు పొట్టి శ్రీరాములు పేరు ప్రతిపాదన**

**వ్యతిరేకించిన బీజేపీ.. ఓయూకు సురవరం పేరు పెట్టాలని సూచన**

హైదరాబాద్: పొట్టి శ్రీరాములు తెలుగు విశ్వవిద్యాలయానికి సురవరం ప్రతాపరెడ్డి పేరును ప్రతిపాదిస్తూ ప్రభుత్వం ప్రవేశపెట్టిన బిల్లుకు సోమవారం శాసనసభ ఆమోదం తెలిపింది. ముఖ్యమంత్రి పక్షాన వైద్య ఆరోగ్య శాఖ మంత్రి దామోదర రాజనర్సింహ సోమవారం ఈ బిల్లును ప్రవేశపెట్టారు. బిల్లు ప్రవేశపెట్టడానికి కారణాలపై సీఎం రేవంత్‌రెడ్డి సభలో ప్రకటన చేశారు. తెలుగు వర్సిటీకి పొట్టి శ్రీరాములు పేరును తొలగించడాన్ని కేంద్రమంత్రి బండి సంజయ్ సహా పలువురు తీవ్రంగా వ్యతిరేకించిన నేపథ్యంలో ఆయన వివరణ ఇచ్చారు.

**పొట్టి శ్రీరాములును తక్కువగా చూడటం లేదు**

'పొట్టి శ్రీరాములు చేసిన కృషిని ఎవరూ తక్కువగా చూడటం లేదు. వారి ప్రాణ త్యాగాన్ని అందరూ స్మరించుకోవాలి. పరిపాలనలో భాగంగా కొన్ని నిర్ణయాలు తీసుకున్నాం. రాష్ట్ర ఏర్పాటుకు కృషి చేసిన వారిని స్మరించుకుని వారి పేర్లు పెట్టుకున్నాం. రాష్ట్ర పునర్విభజన తర్వాత గత పదేళ్లుగా ఈ ప్రక్రియ కొనసాగుతోంది. అయితే కొందరు కొన్ని వర్గాల్లో అపోహలు కలిగించే ప్రయత్నం చేస్తున్నారు. కేంద్ర పదవుల్లో ఉన్నవారు కూడా ఇలా చేయడం సమంజసం కాదు. ఉమ్మడి రాష్ట్రంలో హెల్త్ యూనివర్సిటీకి ఎన్టీఆర్ పేరుండేది. రాష్ట్ర విభజన తర్వాత ఎన్టీఆర్ హెల్త్ యూనివర్సిటీ ఏపీకి వెళ్లగా తెలంగాణలో హెల్త్ యూనివర్సిటీకి కాళోజీ పేరు పెట్టుకున్నాం. ఇది ఎన్టీఆర్‌ను అగౌరవపరిచినట్టు కాదు. రాష్ట్ర విభజన తర్వాత ఆచార్య ఎన్జీ రంగా వ్యవసాయ యూనివర్సిటీకి ప్రొఫెసర్ జయశంకర్ పేరు పెట్టుకున్నాం. వైఎస్ పేరుతో ఉన్న హార్టీకల్చర్ యూనివర్సిటీకి కొండా లక్ష్మణ్ బాపూజీ పేరు పెట్టుకున్నాం. వెంకటేశ్వర వెటర్నరీ యూనివర్సిటీకి పీవీ నరసింహారావు పేరును పెట్టుకున్నాం. ఇదే కోవలో తెలుగు వర్సిటీకి సురవరం ప్రతాప్‌రెడ్డి పేరు పెట్టుకున్నాం.

**వ్యక్తులను అగౌరవ పరిచేందుకు కాదు..**

ఏపీలో ఆ పాత పేర్లతో యూనివర్సిటీలు, సంస్థలు కొనసాగనున్నందున తెలంగాణలో కూడా అవే పేర్లతో ఉంటే పరిపాలనలో గందరగోళం ఏర్పడే అవకాశం ఉన్నందున మార్చుకుంటున్నాం. అంతే కానీ వ్యక్తులను అగౌరవపరిచేందుకు కాదు. రాష్ట్ర ప్రభుత్వం తీసుకుంటున్న నిర్ణయాలకు బాధ్యతాయుత పదవుల్లో ఉన్న కొందరు కులాన్ని ఆపాదిస్తున్నారు. కుల, మత ప్రాతిపదికన విభజించి రాజకీయ ప్రయోజనాలు పొందాలనుకోవటం తప్పు. గుజరాత్‌లో సర్దార్ వల్లభాయ్ పటేల్ పేరుతో ఉన్న స్టేడియంకు ఆయన పేరు తొలగించి నరేంద్ర మోదీ పేరు పెట్టారు. మేం అలాంటి తప్పిదాలు చేయలేదు..'అని రేవంత్ చెప్పారు. 'మాకు ఆర్యవైశ్యులపై, పెద్దలు పొట్టి శ్రీరాములుపై అపార గౌరవం ఉంది. ఆయన త్యాగాలు, ఆయన దేశభక్తిని సమున్నతంగా స్మరించుకునేలా.. ఇటీవలే ఘనంగా ప్రారంభించుకున్న చర్లపల్లి రైల్వే టెర్మినల్‌కు ఆయన పేరు పెట్టుకుందాం. ఈ మేరకు కేంద్ర మంత్రులు కిషన్‌రెడ్డి, బండి సంజయ్‌లకు లేఖ రాస్తా. ఇక మాజీ సీఎం కె.రోశయ్య ఇంటికి చేరువలోనే ఉన్న ప్రభుత్వ నేచర్ క్యూర్ ఆసుపత్రికి రోశయ్య పేరు పెట్టడంతో పాటు ఆవరణలో ఆయన విగ్రహం కూడా ఏర్పాటు చేయాలని నిర్ణయించాం.




## ఇల్లపల్లి హైస్కూల్లో ఎన్ ఐ డి టి సి పి కార్యక్రమం

జనసముద్రంన్యూస్: బిక్కవోలు, మార్చి:17 తూర్పుగోదావరి జిల్లా అనపర్తి నియోజకవర్గం బిక్కవోలు మండలం ఇల్లపల్లి జిల్లా పరిషత్ హై స్కూల్ నందు జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారుల ఆదేశాల మేరకు ఎన్ఐడిసిపి కార్యక్రమంలో భాగంగా వైద్య అధికారి డాక్టర్ ఎం దుర్గాదేవి ఆధ్వర్యంలో మూడవ తరగతి నుండి ఆరో తరగతి విద్యార్థినీ విద్యార్థులకు ఐదు నుండి 12 సంవత్సరాలు గల పిల్లలకు అయోడిన్ లోపల నిర్ధారణ పరీక్షలు మరియు యూరిన్ టెస్ట్ లు 90 మందికి నిర్వహించుట జరిగింది ఈ పరీక్షలకోసం శాంపిల్స్ తీసి జిల్లాకు పంపించడం జరిగిందని ఈ కార్యక్రమంలో ప్రాథమిక ఆరోగ్య కేంద్రం సిబ్బంది,సూపర్వైజర్స్,రంగాపురం ఇల్లపల్లి ఆరోగ్య కార్యకర్తలు, ఏం ఎల్ హెచ్ పి ఎస్, ఆశావర్కర్లు,ల్యాబ్ టెక్నీషియన్స్ పాల్గొన్నారు ఈ కార్యక్రమం విజయవంతంగా జరుగుటకు సహకరించిన పాఠశాల ఇంచార్జ్ ప్రధానోపాధ్యాయురాలు యం శారద జ్యోతి మరియు పాఠశాల స్టాప్ ఇంచార్జ్ ఉపాధ్యాయులు తమలంపూడి ఈశ్వర్ రెడ్డి లకు డాక్టర్ దుర్గాదేవి కృతజ్ఞతలు తెలియజేశారు

## కేంద్రమంత్రి శ్రీనివాస వర్మ పరామర్శించిన చాట్రాతి,

### - మండల అధ్యక్షులు గుడ్ల రాంబాబు

జనసముద్రం న్యూస్జీలుగుమిల్లి, మార్చి–17:

కేంద్రమంత్రి శ్రీనివాస్ వర్మను భారతీయ జనతా పార్టీ జిల్లా కార్యదర్శి చాట్రాతి ప్రసాద్ ఆదివారం భీమవరం లోని ఆయన స్వగృహంలో పరామర్శించారు. కేంద్ర మంత్రి శ్రీనివాస వర్మ ఇటీవల ఢిల్లీలో జరిగిన కారు ప్రమాదంలో స్వల్పంగా గాయపడ్డారు. ఈ నేపథ్యంలో మండల భారతీయ జనతా పార్టీ మండల అధ్యక్షులు గుడ్ల రాంబాబుతో కలసి చాట్రాతి కేంద్ర మంత్రి వర్మని పరామర్శించి ఆయన యోగక్షేమాలు అడిగి తెలుసుకున్నారు.



## శాంతినికేతన్ పాఠశాల లో ఘనంగా స్వపరిపాలన దినోత్సవం

దామరచర్ల మండలం.మార్చి 17.(జనసముద్రం న్యూస్): మండల కేంద్రంలోని శాంతినికేతన్ ఉన్నత పాఠశాలలో స్వపరిపాలన దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు,ఇట్టి సందర్భంగా విద్యార్థులు ప్రజా ప్రతినిధులుగా,అధికారులుగా,ఉపాధ్యాయులుగా పాత్రలను పోషించారు,విద్యార్థులు పోషించిన పాత్రలను జీవితంలో నిజం చేసుకునేందుకు కృషి చేసి ఉన్నత శిఖరాలకు ఎదగాలని ప్రిన్సిపాల్ లిమా మేరీ ఆకాక్షించారు,అనంతరం అత్యుత్తమ ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు బహుమతులను అందజేశారు.ఇట్టి కార్యక్రమంలో ప్రిన్సిపాల్ సిస్టర్ లిమా మేరీ,ఉపాధ్యాయులు సత్యనారాయణ,హనుమాన్,భీష్మా రెడ్డి,శ్రీను ,కిషన్ ,శేఖర్, జాన్ పీటర్,సునీత,సులోచన,కృష్ణవేణి తదితరులు పాల్గొన్నారు.



### పదవ తరగతి పరీక్షలు వ్రాసే విద్యార్థులకు శుభాకాంక్షలు తెలియజేసిన తెలుగుదేశం పార్టీ ముస్లిం మైనార్టీ నాయకులు షేక్ జానీ.

జనసముద్రంన్యూస్ ,మాచర్ల మార్చి 17. 17/03/2025 వ తేదీ (సోమవారం) నుండి రాష్ట్ర వ్యాప్తంగా ప్రారంభం అయిన పదవ తరగతి పరీక్షలు వ్రాసే విద్యార్థిని, విద్యార్థులకు మాచర్ల పట్టణ తెలుగుదేశం పార్టీ ముస్లిం మైనార్టీ నాయకులు షేక్ జానీ శుభాకాంక్షలు తెలిపారు. విద్యార్థినీ విద్యార్థులు పరీక్షలు రాసే సమయాలలో ఎలాంటి ఒత్తిళ్లకు ఒడిదుడుకులకు లోను కాకుండా ప్రశాంతమైన వాతావరణంలో పరీక్షలు రాసి మంచి ఫలితాలు సాధించాలని ఆకాంక్షించారు. ప్రతి విద్యార్థిని విద్యార్థులు చదువును కష్టంతో కాకుండా, ఇష్టంతో చదివి మరిన్ని విజయాలు సాధించాలని తెలియజేశారు. పదవ తరగతిలో వచ్చే ఫలితాలే జీవితంలో ఉన్నత చదువులకు పునాదిగా భావించాలన్నారు. కూటమి ప్రభుత్వం పదవ తరగతి పరీక్షలు వ్రాసే విద్యార్థుల సౌకర్యార్థం ఉచితంగా ఆర్.టీ.సీ బస్సులను ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు.విద్యార్థులు ఉచిత ఆర్టీసీ బస్సులను సద్వినియోగం చేసుకొని ఉదయం 8:30 గంటలకు పరీక్ష కేంద్రానికి చేరుకోవాలన్నారు.పరీక్షలు వ్రాయడానికి కావలసిన హాల్ టికెట్, ప్యాడు, పెన్నులు మొదలైనవి విద్యార్థులు తమ వెంట తీసుకెళ్లాలని సూచించారు.ఉపాధ్యాయుల శ్రమను,తల్లిదండ్రులు కష్టాలను విద్యార్థులు గుర్తు చేసుకొని పరీక్షలకు సన్నద్ధం కావాలనీ షేక్ జానీ తెలియజేశారు.

# ఓబులవారిపల్లి లో వ్యక్తిపై దాడి..!!కేసు నమోదు.

### పాత కక్షలు మనసులో పెట్టుకొని, ఘర్షణలకు పాల్పడితే కఠిన చర్యలు తప్పవు. అంటున్న ఎస్సై.

### దాడికి పాల్పడిన పలువురు పైన.. బైండ్ వర్ కేసులు.

అన్నమయ్య జిల్లా ఇన్చార్జి న్యూస్ మార్చ్ 17 జనసముద్రం న్యూస్

అన్నమయ్య జిల్లా రైల్వే కోడూరు నియోజకవర్గంలోని ఓబులవారిపల్లి మండలంలో బ్రాందీ షాపు వద్ద కొవ్వూరు శివ అనే వ్యక్తిపై ఓబులవారిపల్లి గ్రామానికి చెందిన పంద%శీ%. అనిల్ కుమార్ రెడ్డి మరికొందరితో శివపై దాడి చేయడంతో పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేయగా ఓబులవారిపల్లి ఎస్సై వెంటనే దాడి చేసిన వారిని అదుపులోకి తీసుకొని వారికి కౌన్సిలింగ్ ఇచ్చి ఈరు వర్గీలు పైన యువకుల పైన బైండూరు కేసులు నమోదు చేసి కౌన్సిలింగ్ ఇచ్చారు. దాడులు పునరావృతమైతే కఠిన చర్యలు తీసుకొని నాన్బెయిల్ కేసులు పెట్టి చట్ట పరంగా శిక్షిస్తామన్నారు ఆయన కథనం మేరకు వివరాలు ఇలా ఉన్నాయి. భార్య భర్తలు మధ్యస్థం విషయంలో కొవ్వూరు శివ దురుసుగా మాట్లాడారని అందువల్లే యువకులు సునీల్ కి సంబంధించిన బంధువులు దాడి చేశారని ఏవైనా సమస్యలు ఉంటే పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేసి చట్టబద్ధంగా శిక్షించాలి తప్ప వ్యక్తిగతంగా దాడులకు దిగితే కఠిన చర్యలు తీసుకుంటామన్నారు, స్థానికులు వివరాల మేరకు సినిమా పకీలో రౌడీయిజం చేస్తూ శివపై




పిడుగులు వర్షం కురిపించి దారుణంగా దాడి చేసి గాయపరిచారని, శివ కుటుంబ సభ్యులు జనసేన నాయకులు విమర్శించారు ఇలాంటివి పునరావృతం కాకుండా పోలీసులు గట్టి చర్యలు తీసుకోవాలని ఇవి చిలికి చిలికి గాలివానలా మారకుండా పోలీసులు జాగ్రత్తలు పాటించాలని పలువురు నాయకులు పార్టీలు కు అతీతంగా చేస్తున్నప్పటికీ.. పోలీసులు గట్టి చర్యలు తీసుకుని దాడి చేసిన వెంటనే సంఘటనా స్థలానికి చేరుకుని దాడి చేసిన వారిని అదుపులోకి తీసుకొని చర్యలు తీసుకున్నామని ఓబులవారిపల్లి ఎస్ఐ తెలిపారు, ఇలాంటి సంఘటనలు పునరావృతం కాకుండా కఠిన చర్యలు తీసుకుంటున్నామన్నారు

# ఆశా కార్మికుల సమస్యలను ప్రభుత్వం వెంటనే పరిష్కరించాలి.

### సిఐటియు మండల నాయకులు బైరం దయానంద్

### మండల తహసిల్దార్ కి వినతి పత్రం అందజేత

దామరచర్ల మండలం.మార్చి 17.(జనసముద్రం న్యూస్): ఆశా కార్మికులకు న్యాయపరమైన వేతనం ఇవ్వాలని అసెంబ్లీ బడ్జెట్ సమావేశాల్లో ఆశా కార్మికులకు వేతనం 18000 వేలుగా నిర్ణయించి ప్రమోషన్ మరియు పీఎఫ్,ఈఎస్ఐ ఉద్యోగ భద్రత సమస్యలను పరిష్కరించాలని సిఐటియు అనుబంధ సంఘం నాయకుల ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున నిరసన తెలిపి ఆశ కార్మికులు 18 రకాల సమస్యలతో కూడిన వినతి పత్రాన్ని మండల తహసిల్దార్ కి అందజేశారు, అనంతరం సిఐటియు మండల నాయకులు బైరం దయానంద్ మరియు ఆశా యూనియన్ సిఐటియు జిల్లా అధ్యక్షురాలు మహేశ్వరి మాట్లాడుతూ 2023 సెప్టెంబర్ 25 నుండి అక్టోబర్ 9 వరకు రాష్ట్రవ్యాప్తంగా 15 రోజులు ఆశా కార్మికులు నిరవధిక సమ్మె చేశారని సమ్మె సందర్భంగా హైదరాబాద్ లోని కోటి కమిషనర్ ఆఫీస్ ముందు వేలాదిమందితో ధర్నా నిర్వహించిన సందర్భంగా ఆనాటి హెల్త్ డైరెక్టర్ శ్రీనివాస రాజు సిఐటియు రాష్ట్ర కమిటీతో చర్చలు జరిపి కొన్ని నిర్దిష్టమైన హామీలు ఇచ్చారని ఆశా కార్మికుల సమస్యల పరిష్కారం కోసం ఐఏఎస్ ఆఫీసర్ ఆధ్వర్యంలో కమిటీ వేసి సమస్యలను పరిశీలించి ప్రభు




త్వానికి తగిన ప్రతిపాదన పంపే విధంగా చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు,కాబట్టే 2023 అక్టోబర్ 9 వ తారీఖున సమ్మెను విరమింప చేశామని దీనితో పాటుగా అసెంబ్లీ ఎన్నికల సందర్భంగా కాంగ్రెస్ పార్టీ తమ మేనిఫెస్టో లో ఆశా వర్కర్లకు వేతనాలు పెంచుతామని ఉద్యోగ భద్రత కల్పిస్తామని హామీ ఇచ్చి 2024 ఫిబ్రవరి 9 న జూలై 30 న డిసెంబర్ 10న ఆరోగ్యశాఖ కమిషనర్ ఆఫీస్ ముందు ఆశా కార్మికులు ధర్నా నిర్వహిస్తే కమిషనర్ స్పందించి 50 లక్షలు ఇన్సూరెన్స్ ఇస్తామని రిటైర్మెంట్ బెనిఫిట్స్ సెలవులు ఇస్తామని టార్గెట్స్ రద్దు చేస్తామని నిర్దిష్టమైన హామీలు ఇచ్చి మరియు స్కూటం డబ్బాలు మోయటం రద్దు చేస్తూ ఉత్తర్వులను జారీ చేశారన్నారు,కానీ ఈనాటికి రాష్ట్ర ప్రభుత్వం ఇచ్చిన హామీలను కానీ సమస్యలను కానీ పరిష్కరించలేదని నాటి నుండి నేటి వరకు ఈ సంవత్సర కాలంలో మంత్రులకు ఎమ్మెల్యేలకు ఉన్నత అధికారులకు ఆశా కార్మికులు సమస్యలపై విజ్ఞప్తి చేస్తూనే వస్తున్నారని ఇట్టి విషయమై కూడా రాష్ట్రవ్యాప్తంగా 17 రోజులు బస్సు యాత్ర కూడా నిర్వహించారని నిరంతరం సమస్యలపై అనేకమైన పోరాటాలు చేస్తూ వస్తున్నా కూడా ఆశా కార్మికులపై ప్రభుత్వం చిన్న చూపు చూస్తుందని ఇప్పటికైనా ఈ మార్చి నెలలో జరిగే అసెంబ్లీ బడ్జెట్ సమావేశాల్లో రాష్ట్ర ప్రభుత్వం ఇచ్చిన హామీ మేరకు భద్రత కల్పించి ఏఎన్ఎం ట్రైనింగ్ పూర్తిచేసిన ఆశా కార్మికులకు ఏఎన్ఎం పోస్టుల్లో ప్రమోషన్ సౌకర్యం కల్పించి మార్కులు వెంటనే నిర్ణయించి కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన హామీని నెరవేర్చాలని అలాగే 50 లక్షల ఇన్సూరెన్స్ గురించి ఉత్తర్వులు ఇచ్చి బెనిఫిట్స్ ఐదు లక్షలు చెల్లించి సగం పెన్షన్ నిర్ణయించి మెడికల్ సెలవులు ఇవ్వాలని కోరారు,అలాగే 21వ తారీకు అన్ని ప్రాథమిక వైద్యశాలల ఆవరణలో సమస్యలపై ప్లే కార్డులను ప్రదర్శించి స్థానిక వైద్యాధికారికి వినతి పత్రం అందజేసి 19వ తారీఖు కలెక్టర్ ముట్టడి కార్యక్రమాన్ని అలాగే 24 వ తారీకు చలో హైదరాబాద్ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు.ఇట్టి కార్యక్రమంలో సిఐటియు మండల సహాయ కార్యదర్శి ఎస్కె సుభాని ఆశా కార్యకర్తలు మండల కమిటీ సభ్యులు జయమ్మ,ఇందిరా,శ్రీదేవి,గౌస్య,పద్మ,సరిత తదితరులు పాల్గొన్నారు.

# బి సాంబశివరెడ్డిని, విధులు నుంచి తొలగించాలి

### ఇతను చేసిన అవినీతిని బయట పెడుతూ, "డీఈవో అనురాధ" మీద కూడా సిబిఐ ఎంక్వయిరీ వెయ్యాలి

### జిల్లా ఓపెన్ స్కూల్ జిల్లా కోఆర్డినేటర్ గా బి సాంబశివారెడ్డి తొలగించాలి అవినీతిపై విచారణ చేపట్టాలి

### ఆర్ఎస్ఎఫ్ రాష్ట్ర అధ్యక్షులు డి.ఎం. ఓబులేసు యాదవ్.

అన్నమయ్య జిల్లా ఇన్చార్జి న్యూస్ మార్చి 17 జనసముద్రం న్యూస్ ఉమ్మడి కడప జిల్లాగ్రీవెన్స్ లో జాయింట్ కలెక్టర్ కి వినతి పత్రం అందజేస్తున్న ఆర్ఎస్ఎఫ్ రాష్ట్ర అధ్యక్షులు డి.ఎం. ఓబులేసు యాదవ్ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జిల్లా ఓపెన్ స్కూల్ జిల్లా కోఆర్డినేటర్ గా బి సాంబశివారెడ్డి అప్పటి కడప జిల్లా డీఈవో అనూరాధ ని మేనేజ్ చేసి అర్హతలు లేకపోయినప్పటికీ ఆయనను నియమించి ఉన్నారు ప్రస్తుతం ఇతని యొక్క అవినీతి ఆగడాలు ఆఫీసులో బెదిరింపులు చాలా ఎక్కువ అవుతూ ఉన్నవి ఓపెన్ స్కూల్ జిల్లా కోఆర్డినేటర్ గైడెన్స్ గైడెన్స్ చాలా స్పష్టంగా 50 సంవత్సరముల లోపల ఉన్నటువంటి వ్యక్తికి ఇవ్వాలని అంతేకాకుండా స్కూల్ అసిస్టెంట్ టీచర్కు ఇవ్వాలని చాలా స్పష్టంగా ఉన్నప్పటికీ ఈయన ప్రధానోపాధ్యాయులు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల తాళ్ల ప్రొద్దుటూరు కొండాపురం మండలం నందు పని చేస్తూ సుమారు 50 సంవత్సరాల 56 సంవత్సరాలు ఉన్నటువంటి వ్యక్తికి అప్పనంగా అప్పగించి ఉన్నారు ఇతని యొక్క బ్యాక్ గ్రౌండ్ చూస్తే పూర్తిగా వైసిపికి చెందినటువంటి వ్యక్తి అనేటటువంటి విషయం కడప జిల్లాలో ఏ ఒక్క ఉపాధ్యాయుడుని అడిగిన చాలా స్పష్టంగా చెబుతారు ఇప్పుడేదో ఆయనకు అంత ఇంట్లో లాభం ఉంటుందని చెప్పి తెలుగుదేశం ఎమ్మెల్సీ దగ్గరికి వెళ్లి బంధువు రూపేనా ఒత్తిడి తీసుకొని వచ్చి అధికారాన్ని చలాఇస్తూ ఉన్నారు కడప జిల్లాలో ఈ ఈ పార్టీ అయినా మా పనులు జరుగుతాయి ఆ పార్టీ అయినా మా పనులు జరుగుతాయి అని చెప్పుకునేటటువంటి వారిలో ఈ సాంబశివారెడ్డి ఒకరు 2023 పశ్చిమ రాయలసీమ శాసనమండలి ఎన్నికలలో ఆటో గ్రాడ్యుయేట్ కు ఇటు ఉపాధ్యాయ ఎన్నికలలో పూర్తిగా వైసిపికి సహకరించినారు అని కడప జిల్లాలో ఏ ఒక్క ఉపాధ్యాయుడు కూడా చాలా స్పష్టంగా చెబుతారు అనేటటువంటి డాక్టర్ అనిల్ కుమార్ రెడ్డి కి ఓటు వేయండి అని అతని తరపున డబ్బులు పంచుతూ జిల్లా అంతా వైసీపీకి గ్రాడ్యుయేట్ కు ఓటు వేయండి అని చెప్పినటువంటి వ్యక్తికి



కూటమి ప్రభుత్వం వచ్చిన తర్వాత ఈ గూటిలో చేరి ఈ పక్షిని అని చెప్పుకుంటూ అత్యంత ఉన్నతమైనటువంటి పదవి అక్రమ మార్గంలో పొంది అవినీతికి పాల్పడుతూ డిఈఓ ఆఫీసు సిబ్బందిని సైతం పెత్తనం చాలా ఇస్తూ ప్రభుత్వానికి చెడ్డ పేరు తీసుకొని వస్తున్నారు. తమరి ఈ విషయం పైన పూర్తి స్థాయిలో దృష్టి పెట్టుకొని ఇంటెలిజెన్స్ వర్గాల యొక్క సమాచారం మేరకు మీరు ఇతని ఓపన్ స్కూల్ కోఆర్డినేటర్ పదవి నుంచి తప్పించి మరొక్క సమర్ధవంతమైనటువంటి ఉపాధ్యాయుడికి కట్ట పెట్టాలని కోరారు

# పంచాయతీ కార్మికులకు కనీస వేతనం అమలు చేయాలి.

### జనాభాకు అనుగుణంగా కార్మికుల సంఖ్యను పెంచాలి ఏఐటియుసి నియోజకవర్గ అధ్యక్షులు కామ్రేడ్ తుమ్మల రాధాకృష్ణ సలహా మేరకు సమావేశం ఏర్పాటు చేయడం జరిగింది

అన్నమయ్య జిల్లా ఇన్చార్జ్ న్యూస్ మార్చ్ 17 జనసముద్రంలో న్యూస్

అన్నమయ్య జిల్లా రైల్వే కోడూరు నియోజకవర్గంలో రైల్వేకోడూరు పట్టణము నందు ఏఐటీయూసీ నియోజకవర్గ సహయ కార్యదర్శి దాసరి జయచంద్ర మేజర్ పంచాయతీ అయిన రైల్వే కోడూరు లో పనిచేస్తున్న పంచాయతీ కార్మికులకు కనీస వేతనం 26వేలు అమలు చేయాలని, రైల్వే కోడూరు పంచాయతీలో జనాభాకు అనుగుణంగా కార్మికులసంఖ్యను పెంచి ప్రస్తుతం పనిచేస్తున్న కార్మికులకు పని భారం తగ్గించాలని ఏఐటీయూసీ రైల్వే కోడూరు నియోజకవర్గ సహయ కార్యదర్శి దాసరి జయచంద్ర డిమాండ్ చేశారు సోమవారం ఉదయం మస్టర్ సమయంలో పంచాయతీ కార్మికులతో సమావేశం ఏర్పాటు చేశారు ఈ సందర్భంగా దాసరి జయచంద్ర మాట్లాడుతూ పంచాయతీ కార్మికులు దశాబ్దాల తరబడి వెట్టిచాకిరీ చేస్తున్నా ప్రభుత్వాలు పట్టించుకోవడం లేదని, కోర్టు తీర్పులు, కార్మికులు పోరాడి సాధించుకున్న ఉత్తర్వులను బుట్టదాఖలు చేస్తూ అధికార యంత్రాంగం నిర్లక్ష్యం వహిస్తోందని ఆరోపించారు రాష్ట్రంలో 28 వేల మంది పంచాయతీ కార్మికులు, మరో 20 వేల మంది గ్రీన్ అంబాసిడర్లు ప్రజలకు సేవలందిస్తున్నట్లు చెప్పారు. వీరికి నెలకు రూ.5 నుంచి 12 వేల లోపే జీతాలు చెల్లిస్తున్నారని తెలిపారు. 4 నుంచి 18 నెలల వరకూ కొన్నిచోట్ల బకాయిలు




పేరుకుపోయినట్లు చెప్పారు. కార్మికులు పోరాడి సాధించుకున్న జిఓలు 551, 132, 142, 680 అమలు చేయడంలో అధికార యంత్రాంగం నిర్లక్ష్యం వహిస్తోందని పేర్కొన్నారు. ప్రభుత్వాలు మారినప్పుడల్లా వేలాదిమందిని రాజకీయ కక్షలతో తొలగిస్తున్నారని తెలిపారు.కార్మికులకు యూనిఫాం,సోపు నూనె, చెప్పులు ఈయస్ఐ, ఈపిఎఫ్ సౌకర్యం కల్పించాలని పంచాయతీ కార్మికుల సమస్యలు పరిష్కారం అయ్యేంతవరకు పోరాటాలే శరణ్యం అన్నారు ఈ కార్యక్రమంలో పెంచలమ్మ రాజేష్ శివయ్య గంగయ్య పుల్లయ్య లక్ష్మీదేవి తేజ గజ రాణమ్మ అచ్చమ్మ మునెమ్మ పెంచలయ్య తదితర కార్మికులు పాల్గొన్నారు.

# శివలింగాపురంలో రేషన్ సరుకులు పంపిణీ చేసిన పట్ల వీడు ఐటిడిపి నాయకులు

జనసముద్రం న్యూస్, మార్చి 17, వెల్దుర్తి మండలం.

పల్నాడు జిల్లా మాచర్ల నియోజకవర్గం వెల్దుర్తి మండలం లోని పట్ల వీడు పంచాయతీలో గల శివలింగాపురం గ్రామంలో సోమవారం రేషన్ సరుకులను టిడిపి నాయకులు పంపిణీ చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో శివలింగాపురం గ్రామస్తులు, టిడిపి నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.





## శ్రీ అభయ ఆంజనేయ స్వామివారి నూతన విగ్రహ ప్రతిష్ట మహోత్సవానికి పాల్గొన్నఅనపర్తి మాజీ ఎమ్మెల్యే దంపతులు.

జనసముద్రంన్యూస్: బిక్కవోలు, మార్చి17 తూర్పుగోదావరి జిల్లా అనపర్తి నియోజకవర్గం బిక్కవోలు మండలం ఊలపల్లి గ్రామంలో శెట్టిబలిజపేట, పెద్దగూడెం నందు శ్రీ అభయ ఆంజనేయ స్వామివారి 32 అడుగుల ఎత్తుగల నూతన విగ్రహ ప్రతిష్ట మహోత్సవం కన్నుల పండుగగా నిర్వహించారు. ఈ మహోత్సవం లో అనపర్తి నియోజకవర్గ వైయస్ఆర్‌సీపీ సమన్వయకర్త, మాజీ శాసనసభ్యులు డాక్టర్ సత్తి సూర్యనారాయణ రెడ్డి శ్రీమతి ఆదిలక్ష్మి దంపతులు పాల్గొన్ని స్వామివారిని దర్శించుకుని స్వామి వారి తీర్థ ప్రసాదాల స్వీకరించారు ఈ కార్యక్రమంలో వైయస్ఆర్‌సీపీ మండల కన్వనర్ పోతుల ప్రసాద్ రెడ్డి (బుజ్జి), శెట్టిబలిజ సభ్యులు, ఆంజనేయ స్వామి మాల ధరించిన భక్తులు, అనుసూరి రాంబాబు, నరాల పెద్ద భద్రం , రాయుడు నరసింహమూర్తి , కురుపూడి రాఘవేంద్ర , నరాల వెంకటరమణ, అనుసూరి శ్రీను, కేత సూరిబాబు , టేకుమూడి రమేష్, కిట్టా సురేష్ , రాయుడు సత్తిబాబు , నరాల రాంబాబు , తొండాపు కాశీ విశ్వనాథరెడ్డి, మల్లంపూడి రాంబాబు ,ఇప్పర్ల సర్వా రాయుడు ,చౌదరి,కర్రి నర్సిరెడ్డి,గొరిపోటి రమణ,బోకం శ్రీను ,గీసాల శ్రీను ,అనుసూరి సాయి ,మానూరి శంకర్ ,రాళ్లపల్లి నూకరాజు, కడియాల శ్రీనివాస్ , కడియాల వీర వెంకట్రావు ,మామిడాల సూరిబాబు , దుంగల శ్రీను తదితరులు వైయస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు,కార్యకర్తలు పాల్గొన్నారు.

## ప్రశాంతంగా పదవ తరగతి పరీక్షలు ప్రారంభం

లింగపాలెం, జనసముద్రం న్యూస్ మార్చి 17లింగపాలెం మండలంలో పదవ తరగతి పరీక్షలు సోమవారం ప్రశాంతంగా ప్రారంభమయ్యాయి. మండల వ్యాప్తంగా నాలుగు పరీక్ష కేంద్రాలలో మొత్తం 624 మంది పరీక్ష రాయాల్సి ఉండగా 614 మంది పరీక్షకు హాజరైనట్టు మండల విద్యాశాఖాధికారి కె. రామారావు తెలిపారు. ధర్మాజీగూడెం పోలీసులు ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా పగడ్బందీగా బందోబస్తు ఏర్పాట్లు చేశారు.




## లక్కిరెడ్డిపల్లి 10 వ తరగతి పరీక్షా కేంద్రాన్ని ఆకస్మికంగా తనిఖీ చేసిన జిల్లా అదనపు ఎస్పీ

### ప్రశాంత వాతావరణంలో పరీక్షలు10 జరగాలి

లక్కిరెడ్డిపల్లి జనసముద్రం న్యూస్ మార్చి 17 అన్నమయ్య జిల్లా ఎస్పీ వి.విద్యాసాగర్ నాయుడు ఐపీఎస్ ఆదేశాల మేరకు, జిల్లా అదనపు ఎస్పీ (అడ్మిన్) యం.వెంకటాద్రి డీఈవో డాక్టర్ కె.సుబ్రహ్మణ్యం తో కలిసి లక్కిరెడ్డిపల్లి మోడల్ స్కూల్ లో జరుగుతున్న 10 వ తరగతి పరీక్ష కేంద్రాలను ఆకస్మికంగా సందర్శించారు. పరీక్షా కేంద్రాల చుట్టూ ఉన్న పరిసరాలను, తీసుకున్న భద్రతా చర్యలు, పరీక్షలు జరుగుతున్న తీరును అదనపు ఎస్పీ పరిశీలించారు. పరీక్షలు ప్రశాంత వాతావరణంలో ఎటువంటి విమర్శలకు తావులేకుండా సమర్థవంతంగా నిర్వహించడానికి పకడ్బందీ చర్యలు తీసుకోవాలని పోలీసు అధికారులు మరియు సిబ్బందిని ఆదేశించారు. పరీక్షలు జరుగుతున్న తీరును అధికారులను అడిగి తెలుసుకున్నారు. పరీక్షల సమయంలో విద్యార్థులకు ఏలాంటి ఇబ్బందులు లేకుండా చూసుకోవాలని సంబంధిత అధికారులకు సూచించారు. విద్యార్థులు ఎలాంటి సెల్ ఫోన్లు, స్మార్ట్ వాచ్లు, పర్సులు మరియు ఇతర ఎలక్ట్రానిక్ వస్తువులను పరీక్ష కేంద్రాల్లోకి తీసుకెళ్ల కుండా క్షుణ్ణంగా తనిఖీలు చేయాలని సూచించారు పరీక్షలు ప్రశాంతమైన వాతావరణం లో సజావుగా, సాఫీగా జరగడానికి పోలీస్ శాఖ తరపు నుండి అన్ని కట్టుదిట్టమైన చర్యలు తీసుకుంటున్నామని తెలియజేశారు



# ట్రాక్టర్ బోల్తా యువకుడు మృతి

### మృతుని కుటుంబ సభ్యులను పరామర్శించిన యనమల మదన్మోహన్

లక్కిరెడ్డిపల్లె మార్చి 17 జనసముద్రం న్యూస్ లక్కడిపల్లి మండలం బి ఎర్రగుడి పంచాయతీలోని చంచర్లపల్లి గ్రామానికి చెందిన వండాడి రాజశేఖర్ 27అనే యువకుడు సోమవారం మామిడి చెట్లకు ట్రాక్టర్ తో నీటిని సఫరా చేస్తుండగా డాక్టర్ అదుపుతప్పి బోల్తా పడి యువకుడు అక్కడికక్కడే మృతి చెందినట్లు బంధువులు తెలిపారు. మృతుడు ట్రాక్టర్ డ్రైవర్ గా పని చేసుకుంటూ జీవనం సాగించేవాడని యధాప్రకారం సోమవారం ఉదయాన్నే ఓ రైతు ట్రాక్టర్ కు డ్రైవర్ గా వెళ్లి మోటార్ వద్ద నీటిని ట్యాంకు నిండా నింపుకొని మామిడి చెట్లకు పట్టేందుకు వెళుతుండగా దారిలో మలుపు తిరిగే చోటు ట్రాక్టర్ ఇంజన్ అదుపుతప్పి బోల్తాపడడంతో అక్కడికక్కడే మృతి చెందాడని వారు తెలిపారు. ఈ మేరకు వెంటనే స్థానికులు హుటాహుటిన సంఘటన స్థలానికి చేరుకొని ఆసుపత్రికి తరలించగా అప్పటికే మృతి చెందినట్లు డాక్టర్ నిర్ధారించాలని బంధువులు తెలిపారు. మృతుడికి రెండు సంవత్సరాల కిందట మొదటి భార్య అనారోగ్యంతో మృతి చెందిందని మళ్లీ రెండో పెళ్లి చేసుకోగా ఆమె ప్రస్తుతం గర్భవతిగా ఉంటూ ప్రసవ సమయం వచ్చినట్లు బంధువులు తెలిపారు. మృదేహానికి పంచనామా నిర్వహించి కేసు నమోదు చేసినట్లు ఎస్సై రవీంద్ర తెలిపారు

# పారిశుద్ధ కార్మికుల సమస్యలు పరిష్కారం చేయాలని విధులు బహిష్కరణ

జనసముద్రం న్యూస్, మదనపల్లి, 17 మార్చి 2025: మదనపల్లి మున్సిపాలిటీలో పనిచేస్తున్న పారిశుద్ధ్య కార్మికుల సమస్యలు పరిష్కరించడంలో అధికారుల నిర్లక్ష్యాన్ని నిరసిస్తూ సోమవారం పనులకు హాజరుకాకుండా కార్మికులు విధులు బహిష్కరించి మున్సిపల్ కార్యాలయం వద్ద నిరసన తెలిపారు ఈ సందర్భంగా ఏపీ మున్సిపల్ వర్కర్స్ యూనియన్ అన్నమయ్య జిల్లా ఆర్గనైజింగ్ సెక్రటరీ. మస్తాన్. సురేష్ కుమార్. నాగరాజు మాట్లాడుతూ........మదనపల్లి మున్సిపాలిటీలో 2022 ఫిబ్రవరి రెండో తారీఖున పారిశుధ్య విభాగంలో పనిచేస్తున్న కార్మికులకు పనిముట్లు ఇస్తామని మాట ఇచ్చి ఇంతవరకు పనిముట్లు ఇవ్వలేదని ఈరోజు పారిశుధ్య విభాగంలో పనిచేస్తున్న కార్మికులు విధులు బహిష్కరించడం జరిగిందని తెలిపారు. ఈపీఎఫ్ ఏఎస్ఎలో నెలకొన్న సమస్యలు దీర్ఘకాలిక సమస్యలుగా ఏర్పడతాయి మదనపల్లి మున్సిపాలిటీలోని కౌంటర్ ఏర్పాటు చేసి పారిశుద్ధ్య ఇంజనీరింగ్ విభాగాలు పనిచేస్తున్న కార్మికులకి ఈపీఎఫ్ ఈఎస్ఐ లో నెలకొన్న సమస్యలను పరిష్కారం చేయాలని కోరారు. గత 8 నెలల నుండి పారిశుద్ధ్య నిమిత్తం కోసం 80 మంది కార్మికులని విధులకు తీసుకోవడం జరిగింది వారికి రెండు మూడు నెలల జీతాలు పెండింగ్లో ఉన్నాయి వెంటనే జీతాలు ఇవ్వాలి డైలీ వేజెస్ కార్మికులకి ఈపీఎఫ్, ఈఎస్ఐ సౌకర్యం కల్పించాలని డిమాండ్ చేశారు. పీఎంజేవై 2024 జూలై నెలకు పూర్తయినది ఇంతవరకు పారిశుద్ధ ఇంజనీరింగ్ విభాగంలో పనిచేస్తున్న కార్మికులకి ఇన్సూరెన్సు ఏర్పాటు చేయమని గతంలో మున్సిపల్ కమిషనర్ దృష్టికి తీసుకొచ్చినా ఇంతవరకు ఇన్సూరెన్స్ లు ఏర్పాటు చేయాలేదని ఉద్దేశంతో.విజయవాడ వరద సహాయ నిమిత్తం కోసం మదనపల్లి మున్సిపాలిటీ నుండి 40



మంది కార్మికులని విధుల కోసం తీసుకోవడం పోవడం జరిగింది వారికి అన్ని మున్సిపాలిటీలలో 6000 రూపాయలు మరియు రెండు జతలు బట్టలు ఇవ్వడం జరిగింది మదనపల్లి మున్సిపాలిటీలో యువకన్నా పోవడం వల్ల పర్మనెంట్ అవుట్సోర్సింగ్ కార్మికులకి రెండు సంవత్సరాల నుంచి పెండింగ్లో ఉన్న నూని, సోపులు, చెప్పులు, బట్టలు, కుట్టు కూలీలను ఇవ్వాలని గతంలో ఎన్ని మార్లు అధికారుల ద్రుష్టికి తీసుకొచ్చిన అధికారులు ఏమాత్రం స్పందించడం లేదన్నారు.కమీషనర్ కార్మికుల సమస్యల నాలుగు రోజుల్లో పరిష్కారం చేస్తామని హామీ ఇవ్వడంతో నిరసన విరమించారు కార్యక్రమంలో ఏఐటీయూసీ నాయకులు ముబారక్. తిరుమలప్ప.పృధ్వీరాజ్.ఇంద్రాణి. గంగులప్పా. నాగరాజు. వంశీ.శంకర ప్రసాద్. శ్రీనివాసులు. వాసు. కార్మికులు తదితరులు పాల్గొన్నారు.



# సైబర్ నేరాలపై ప్రజలకు అవగాహన:

జనసముద్రం న్యూస్, భీమారం మార్చి 17:


భీమారం పోలీస్ స్టేషన్ పరిధి లోని సుంకరి పల్లెలో ప్రస్తుతం సమాజంలో జరుగుతున్న, సైబర్ నేరాలు, డ్రగ్స్, గంజాయి, మహిళలు ఎదుర్కొంటున్న సమస్యలపై భీమారం ఎస్సై కే శ్వేత ఆధ్వర్యంలో పోలీస్ కళా జాత కార్యక్రమం నిర్వహించారు, ఎస్సై మాట్లాడుతూ రామగుండం పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ ఝా ఆదేశాల మేరకు ప్రజలకు సమాజంలో జరుగుతున్న నేరాలపై అవగాహన కల్పించడం జరుగుతుందని, ప్రజలకు ఏమైనా సమస్య లుంటే పోలీసు వారిని సంప్రదించాలన్నారు



# టిడిపికార్యకర్త పాడే మోసిన ఎమ్మెల్యే మద్దిపాటి వెంకటరాజు

(జనసముద్రం న్యూస్ ఏలూరు జిల్లా ప్రతినిధి) వెంకట కృష్ణాపురం,మార్చి 17

ద్వారకాతిరుమల మండలం వెంకటకృష్ణపురం గ్రామంలో తెలుగుదేశం పార్టీ సామాన్య కార్యకర్త అయిన తాడేపల్లి రమేష్ చనిపోయిన విషయం తెలియగానే గోపాలపురం ఎన్డీఏకూటమి ఎమ్మెల్యే వెంకటరాజు మండలం మరియుస్థానిక పార్టీ నేతలతో అక్కడికి వెళ్లి పాడే మోసి వారి ఇద్దరు ఆడ బిడ్డలకు అండగా ఉంటామని హామీ ఇచ్చి, అక్కడే 50,000 ఆర్థిక సహాయాన్ని ప్రకటించి వారి కుటుంబానికి భరోసా ఇచ్చారు. ఈ కార్యక్రమంలో జడ్పిటిసి చిగురుపల్లి సామిల్, మండల పార్టీ అధ్యక్షులు లంక సత్తిపండు) సత్యనారాయణ, తిమ్మాపురం పార్టీ నాయకులు పోలిన శ్రీను, మండల బీసీ నాయకులు మట్టపర్తి రూపేష్ కుమార్, మాజీ ఎంపీపీ తనయుడు ఏపూరి కిషోర్, వెంకటకృష్ణాపురం నాయకులు, అధిక సంఖ్యలో పాల్గొన్నారు.



## వలస కార్మికుల వివరాల నమోదుకు అవకాశం కల్పించాలని

### కలెక్టర్ కు వినతి పత్రం

### దేవరకొండ నరసింహ చారి మాజీ కౌన్సిలర్

జన సముద్రం న్యూస్ జిల్లా ప్రతినిధి ।

తెలంగాణ రాష్ట్రంలో జీవనోపాధి కోసం ఇతర రాష్ట్రాల నుండి వలస వచ్చిన ప్రతి కార్మికుడు వ్యాపారుల వివరాలు ప్రభుత్వం ద్వారా నమోదు కు ప్రత్యేక సెల్ ఏర్పాటు చేసి వారి వివరాలు సేకరించి ఏ ఏ ప్రాంతంలో ఉపాధి కోసం నివాసం ఉంటున్నారో అదే ప్రాంతంలో వారి వివరాలు నమోదు చేయించుకోవాలని ఆదేశాలు జారీ చేసినట్లయితే ఇతర రాష్ట్రాల నుండి వచ్చిన వారు చేస్తున్న దొంగతనాలు ఇతర అ సాంఘిక కార్యక్రమాలు నిరోధించవచ్చని వారం క్రితం పోచంపల్లి మండలం జిబ్లక్పల్లి గ్రామంలో జరిగిన సంఘటన మరో ప్రాంతంలో కాకుండా నిరోధించవచ్చని జిబ్లక్పల్లి ఘటన లో పోలీసులు చాలా చక్యంగా వ్యవహరించి దోషులను వెంటనే పట్టుకున్నారని వలస కార్మికుల వివరాలు ఎక్కడికి అక్కడ నమోదు కు ఆదేశాలు ఇచ్చినట్లయితే ఎన్నో నేరాలు అదుపులోకి వస్తాయని వివరాల నమోదుకు అయ్యే ఖర్చు వారి వద్ద నే వసూలు చేసి నమోదుకు అవకాశం కల్పించాలని జిల్లా కలెక్టర్ కార్యాలయంలో జిల్లా కలెక్టర్ హనుమంతు రావు గారికి మాజీ కౌన్సిలర్ దేవరకొండ నర్సింహ చారి ఆధ్వర్యంలో వినతిపత్రం సమర్పించారు ఇట్టి కార్యక్రమంలో. విశ్వబ్రాహ్మణ విశ్వకర్మ ఐక్య సంఘం రాష్ట్ర సహాయ కార్యదర్శి దేవరకొండ వెంకటాచారి కుంచం రాజు ఉమాకాంత్ కిరణ్ కుమార్ లు పాల్గొన్నారు.



## విద్యార్థులు ఉన్నత లక్ష్యాన్ని చేరుకోవాలి

### వీడ్కోలు కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా పాల్గొన్న డాక్టర్ ర్యాకల శ్రీనివాస్

యాదాద్రి భువనగిరి జిల్లా (మార్చి.17) జనసముద్రం న్యూస్ భువనగిరి మండలం కూనూరు గ్రామం జెడ్పీహెచ్ఎస్ పాఠశాలలో పదవ తరగతి విద్యార్థుల వీడుకోలు కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా సామాజికవేత్త,బిఆర్ఎస్ జిల్లా నాయకులు డాక్టర్ ర్యాకల శ్రీనివాస్ హాజరయ్యారు. ఈ సందర్భంగా శ్రీనివాస్ మాట్లాడుతూ విద్యార్థులు విద్యతో పాటు క్రమశిక్షణ తల్లిదండ్రులు గురువుల పట్ల గౌరవం కలిగి ఉండాలని అలాగే పదవ తరగతి చదువుతున్న విద్యార్థులు మంచి మార్కులు సాధించాలని విద్యార్థులకు సూచించారు. ఉన్నత చదువుల కొరకు ఆర్ ఎస్ కె ఫౌండేషన్ చేయూత ఉంటుందని తెలిపారు. అనంతరం పాఠశాల ప్రధానోపాధ్యాయులు,ఉపాధ్యాయ బృందం కలిసి డా.శ్రీనివాస్ ని శాలువాతో సత్కరించారు. ఈ కార్యక్రమంలో భువనగిరి మాజీ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ అబ్బగాని వెంకటేష్,బిఆర్ఎస్ యువజన నాయకులు నాగేంద్రబాబు మరియు బాత్క అశోక్,స్టూడెంట్ మిత్ర సంస్థ ఫౌండర్ చుక్కల రాము,విద్యార్థులు తదితరులు పాల్గొనడం జరిగింది.



## అండే కార్ సురేందర్ కి మార్కెట్ కమిటీ డైరెక్టర్ గా ప్రమాణస్వీకారంలో పాల్గొన్న కాంగ్రెస్ నాయకులు

జన సముద్రం న్యూస్ జిల్లా ప్రతినిధి –

మహేశ్వరం వ్యవసాయ మార్కెట్ కమిటీ డైరెక్టర్ గా ప్రమాణస్వీకారం చేశారు శ్రీ అండే కార్ సురేందర్ కి గారికి కాంగ్రెస్ పార్టీ నాయకులు హేరే కార్ శ్రీను ఆధ్వర్యంలో హృదయపూర్వక శుభాకాంక్షలు తెలిపి వారికి ఘనంగా శాల్వతో సన్మానించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి అన్ని కులాల వారిగా కష్టపడ్డ వారికి కాంగ్రెస్ పార్టీకి గెలుపుకోసం పనిచేసే ప్రతి ఒక్క కాంగ్రెస్ కార్యకర్తలను గుర్తించి పదవులు వస్తాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న బీసీ సంఘం నాయకులు బోయిని బాలయ్య హీరే కారు గజానంద్ జమాల్పూర్ పాండు కాంగ్రెస్ పార్టీ నాయకులు లకంజి ఎండి కరీం తదితరులు పాల్గొన్నారు.



## పరిసరాల పరిశుభ్రత పై అవగాహన ర్యాలీలో పాల్గొన్న కార్పొరేటర్ వెంకటేష్ గౌడ్

జనసంద్రం న్యూస్ కూకట్పల్లి ప్రతినిధి మార్చ్ 18 కూకట్పల్లి పరిధిలో ప్రతిఒక్కరు పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుతూ చెత్తను రోడ్లపై వేయకూడదని సూచిస్తూ 124 ఆల్విన్ కాలనీ డివిజన్ పరిధిలోని ఎల్లమ్మబండలో డివిజన్ కార్పొరేటర్ దొడ్ల వెంకటేష్ గౌడ్ జి.ఎచ్.ఎం.సి శానిటేషన్ ఆఫీసర్ శ్రీనివాస్ రావు డి వై ఈ ఈ ఎస్ డబ్ల్యూ ఎం మరియు పారిశుధ్య సిబ్బంది తో కలిసి ర్యాలీ నిర్వహించి అవగాహన కల్పించడం జరిగింది. ఈ సందర్భంగా కార్పొరేటర్ మాట్లాడుతూ ప్రజలందరూ వారి పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని అన్నారు. వారానికి ఒకసారైనా తనిఖీచేసుకుని మీ ఇంటి పరిసరాలలో ఉన్న నీటి నిల్వలను తొలగించాలని అన్నారు. ముఖ్యంగా చెత్తను వీధుల్లోనూ కాలువలోను చెరువుల్లోనూ వేయకుండా తడి చెత్త పొడి చెత్త వేరు చేసి చెత్త సేకరించే ఆటోలలో మాత్రమే వేయాలని సూచించారు. పారిశుధ్య కార్మికులకు సహకరించి, మీ ఇంటి పరిసరాలను శుభ్రంగా ఉంచుకుని రోగాల బారిన పడకుండా చూసుకోవాలని తెలియచేసారు. కార్యక్రమంలో యువనేత దొడ్ల రామకృష్ణ గౌడ్, పాండుగౌడ్, గుడ్ల శ్రీనివాస్, షౌకత్ అలీ మున్నా, సయ్యద్, అగ్రవాసు, కైసర్, ఇస్మాయిల్, పోశెట్టిగౌడ్, వాలి నాగేశ్వరరావు, మహేష్, ఖలీమ్, రసూల్, రాజ్యలక్ష్మి, సౌందర్య, పుట్టం దేవి, జి.ఎచ్.ఎం.సి అధికారులు శానిటేషన్ సూపర్వైజర్ మనోహర్ రెడ్డి, ఎస్.ఆర్.పి నాయక్, మల్లేష్, వెంకట్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# అంగన్వాడి సమస్యలు పరిష్కరించాలని కలెక్టరేట్ ముందు వంట వార్పు

**రిటైర్మెంట్ అయిన టీచర్లకు హెల్పర్స్కు రిటైర్మెంట్ బెనిఫిట్స్ వెంటనే చెల్లించాలి ధర్నా**

**సిఐటియు**



జన సముద్రం న్యూస్ జిల్లా ప్రతినిధి –రాష్ట్ర ప్రభుత్వం ప్రకటించిన విధంగా రిటైర్మెంట్ అయినా టీచర్లకు రెండు లక్షలు ఆయాలకు ఒక లక్ష చొప్పున వెంటనే చెల్లించాలి చెల్లించాలని సిఐటియు జిల్లా అధ్యక్ష కార్యదర్శులు దాసరి పాండు కల్లూరు మల్లేశులు ప్రభుత్వాన్ని డిమాండ్ చేసినారు సోమవారం రోజున సిఐటియు ఆధ్వర్యంలో జిల్లా కలెక్టర్ కార్యాలయం ముందు అంగన్వాడి ల సమస్యను పరిష్కరించాలని కోరుతూ 17 18 తేదీలలో వంట వార్పు మహాధర్నాలో భాగంగా కలెక్టర్ కార్యాలయం ముందు ధర్నా నిర్వహించడం జరిగిందిలి ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన అంగన్వాడి ఐసిడిఎస్ వ్యవస్థలో 50 సంవత్సరాల నుండి చిన్నపిల్లలకు విద్యాబుద్ధులు నేర్పుతూ గర్భిణీలకు పౌష్టికాహారం అందిస్తూ మాతా శిశు మరణాలను తగ్గించి దేశం ఆర్థిక అభివృద్ధిలో ముఖ్యమైన పాత్ర పోషిస్తున్న అంగన్వాడీ టీచర్స్ అండ్ హెల్పర్స్ సమస్యలు పరిష్కరించడం లో ప్రభుత్వాలు నిర్లక్ష్యం వహిస్తున్నాయని అంగన్వాడి టీచర్స్ అండ్ హెల్పర్ సమస్యలు పరిష్కరించేది పోయి అంగన్వాడి వ్యవస్థని నిర్వీర్యం చేయడానికి కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ప్రయత్నం చేస్తున్నాయని పీఎం శ్రీ పథకం ఎన్ ఈ పి నూతన జాతీయ విద్యా విధానం అమలు చేసి టీచర్లను హెల్పర్స్ ను ఇంటికి పంపియ్యడానికి ప్రయత్నాలు చేస్తున్నాయని దీనివల్ల ఐసిడిఎస్ ను నిర్వీర్యం చేసే చర్యలే దీని వల్ల అంగన్వాడీ కేంద్రంలో టీచర్ హెల్పర్ అందించే సేవను ప్రజలకు దూరం అవుతాయని ఇవేవీ కాకుండా కేవలం ప్రజలకు ఇస్తే సరిపోతుందని ప్రభుత్వం చెప్పకనే చెబుతున్నది. వీటితో పాటు వచ్చే విద్యా సంవత్సరం నుండి రాష్ట్రంలో నూతన జాతీయ విద్యా విధానం చట్టం అమలు చేయాలని చూస్తున్నదని అంగన్వాడి టీచర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ జిల్లా అధ్యక్ష కార్యదర్శులు బూరుగు స్వప్న సిలువేరు రమా కుమారి లు మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ప్రైవేటీకరణ చేయాలని చూస్తున్నది ఇవన్నీ అమలు జరిగితే రాష్ట్రంలో క్రమంగా ఐసిడిఎస్ బలహీనపడి శాశ్వతంగా మూతపడే ప్రమాదం ఉన్నది పేద ప్రజలతోపాటు అంగన్వాడీ టీచర్లు హెల్పర్స్ కు నష్టం కలిగించే ఈ నిర్ణయాలను రాష్ట్ర ప్రభుత్వం వెంటనే ఉపసంహరించుకోవాలని ప్రతి నెల ఒకటో తేదీన వేతనాలు చెల్లించాలని మొబైల్ అంగన్వాడి సెంటర్ రద్దుచేసి ఐసిడిఎస్ సేవలు పాత పద్ధతిలోనే కొనసాగించాలని ఐసిడిఎస్ కు బడ్జెట్ పెంచి బలపితం చేయాలని పక్క భవనాలు మౌలిక వసను కల్పించాలని వారు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు ఈ కార్యక్రమంలో నాయకులు సిద్ధమ్మ సునీత వసంత ఉమా పద్మ ప్రమీల షాహిదా రుక్మిణి కళ్యాణి మంజుల లక్ష్మి తదితరులు పాల్గొన్నారు

# ఈ బడ్జెట్ సమావేశాల్లో బస్వాపురం ప్రాజెక్టు నిర్మాణానికి రూ.500 కోట్లు కేటాయించాలి

**మల్లన్న సాగర్ నుంచి ఒక టీఎంసీల నీళ్లు తెచ్చి బస్వాపురం ప్రాజెక్టు ద్వారా ఈ**

**ప్రాంత రైతాంగానికి సాగునీరు అందించి ఎండిపోతున్న పొలాలను కాపాడాలి**

**-సిపిఎం రౌండ్ టేబుల్ సమావేశంలో పాల్గొన్న నాయకుల డిమాండ్**





యాదాద్రి భువనగిరి జిల్లా (మార్చి.17)జనసముద్రం న్యూస్ భువనగిరి:–తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఈ బడ్జెట్ సమావేశాల్లో బస్వాపురం ప్రాజెక్టు నిర్మాణానికి తక్షణం రూ.500 కోట్ల రూపాయలు కేటాయించాలని,ఎండిపోతున్న పొలాలకు సాగునీరు అందించడానికి మల్లన్న సాగర్ ద్వారా ఒక టీఎంసీ నీళ్లు బస్వాపురం ప్రాజెక్టు తేవాలని సిపిఎం రాష్ట్ర కమిటీ సభ్యులు కొండమడుగు నర్సింహ,బి.ఎస్.పి రాష్ట్ర నాయకులు బట్టు రామచంద్రయ్య,రైతు సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి మాటూరి బాలరాజు గౌడ్,బిఆర్ఎస్ మండల అధ్యక్షులు జనగాం పాండు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.సోమవారం రోజున స్థానిక టి.ఎన్.జి.ఓ భవన్,భువనగిరిలో బస్వాపురం ప్రాజెక్టు నిర్మాణానికి ఈ బడ్జెట్ సమావేశాల్లో రూ.500 కోట్లు కేటాయించాలని కోరుతూ సిపిఎం భువనగిరి మండల కమిటీ ఆధ్వర్యంలో మండల కార్యదర్శి పల్లెర్ల అంజయ్య అధ్యక్షతన రౌండ్ టేబుల్ సమావేశం జరగగా ఈ సమావేశంలో పాల్గొన్న నాయకులు మాట్లాడుతూ యాదాద్రి భువనగిరి జిల్లాలో 10 మండలాలు 1.88 లక్షల ఎకరాల భూమికి సాగునీరు అందించే అత్యంత కీలకమైన బస్వాపురం ప్రాజెక్టుకు ప్రభుత్వము నిధులు కేటాయించి వెంటనే పూర్తి చేయాలని అన్నారు.500 కోట్ల రూపాయల కేటాయిస్తే బస్వాపురం ప్రాజెక్టులో ముంపుకు గురవుతున్న తిమ్మాపురం,లప్పనాయక్ తండ,చౌకులతండ గ్రామ ప్రజలకు ఇండ్లకు, భూములకు పరిహారంతో పాటు నూతన గ్రామాల నిర్మాణం కూడా పూర్తి అవుతుందని అన్నారు.ఇప్పటికైనా జిల్లా ఇన్చార్జి మంత్రి, బస్వాపురం ప్రాజెక్టు పరిధిలోని శాసనసభ్యులు కూడా నిధులు తెచ్చే విధంగా ప్రయత్నం చేయాలని సూచించారు. ఎండల తీవ్రత వల్ల బస్వాపురం ప్రాజెక్టులో ఉన్న నీళ్లు కూడా తగ్గాయని వెంటనే మల్లన్న సాగర్ ద్వారా ఒక టీఎంసీ నీళ్లు తీసుకువచ్చి బస్వాపురం ప్రాజెక్టు ద్వారా అన్ని చెరువులు నింపి సాగునీరు అందించి పంట పొలాలను కాపాడాలని వారు కోరారు.ఈ రౌండ్ టేబుల్ సమావేశంలో జిల్లా కమిటీ సభ్యులు దయ్యాల నర్సింహ తక్షణము 500 కోట్ల రూపాయలు విడుదల చేయాలని,నిర్వాసితులను ఆదుకోవాలని,ఒక టీఎంసీ నీళ్లు తీసుకురావాలని తీర్మానం ప్రవేశపెట్టగా ఇంకా ఈ సమావేశంలో మదర్ డైరీ డైరెక్టర్ కస్తూరి పాండు,మాజీ సర్పంచ్ లు కొండ స్వామి,ఎదునూరు మల్లేశం, మాజీ ఉప సర్పంచ్ ఎడ్ల దర్శన్ రెడ్డి,సిపిఎం పట్టణ కార్యదర్శి మాయ కృష్ణ,ప్రజాసంఘాల నాయకులు కొండ అశోక్, గంధమల్ల మాతయ్య,మోటె ఎల్లయ్య, వడ్డెబోయిన వెంకటేష్, రాంపల్లి వెంకటేష్,శీలం స్వామి,నకిరేకంటి బాలయ్య, ఏ. ఐలయ్య,ఎడ్ల నారాయణరెడ్డి, వి. రాంబాబు తదితరులు పాల్గొన్నారు.

# మేడ్చల్ మున్సిపల్ లో శ్రీ మల్లికార్జున స్వామి కళ్యాణ మహోత్సవం

**-ముఖ్య అతిథులుగా హాజరైన మేడ్చల్ ఇంచార్జ్ తోటకూర వజ్రేష్ యాదవ్,జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు సింగిరెడ్డి హరివర్ధన్ రెడ్డి**



మేడ్చల్ మల్కాజ్ గిరి జిల్లా (మార్చి.17)

జనసముద్రం న్యూస్ మేడ్చల్ మున్సిపల్ లో శ్రీ మల్లికార్జున స్వామి కళ్యాణ మహోత్సవం కార్యక్రమంలో భాగంగా యాదవ సంఘం మరియు మేడ్చల్ మున్సిపల్ కాంగ్రెస్ పార్టీ నాయకుల ఆహ్వానం మేరకు టీపీసీసీ ఉపాధ్యక్షుడు మేడ్చల్ నియోజకవర్గం ఇంచార్జ్ తోటకూర వజ్రెష్ యాదవ్,మేడ్చల్ మల్కాజ్ గిరి జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు సింగిరెడ్డి హరివర్ధన్ రెడ్డి ముఖ్యఅతిథులుగా హాజరై ప్రత్యేక పూజలు నిర్వహించి,తీర్థ ప్రసాదాలు స్వీకరించడం జరిగింది.ఈ కార్యక్రమంలో మేడ్చల్ మార్కెట్ కమిటీ చైర్మన్ బొమ్మలపల్లి నరసింహులు యాదవ్,మేడ్చల్ మున్సిపల్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు వేముల శ్రీనివాస్ రెడ్డి,మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా రీజినల్ ట్రాన్స్పోర్ట్ అథారిటీ (ఆర్టిఏ)మెంబర్,తూంకుంట మున్సిపల్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు భీమిడి జైపాల్ రెడ్డి,మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ ఊదండపురం సత్యనారాయణ,డైరెక్టర్లు రేగు రాజు,దుర్గం శివశంకర్,మాజీ కౌన్సిలర్లు కౌడె మహేష్,చాప రాజు,రొయ్యపల్లి మల్లేష్ గౌడ్,జాకెట్ దేవా,బత్తుల శివ కుమార్,శామీర్పేట్ కట మైసమ్మ దేవాలయం చైర్మన్ మహేందర్ యాదవ్,మేడ్చల్ మున్సిపల్ సీనియర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు మర్రి రాజశేఖర్ రెడ్డి,దుర్గం వెంకటేష్,నడికోపు రంజిత్,మేడ్చల్ యువజన కాంగ్రెస్ అధ్యక్షులు లవంగు రాకేష్,వేముల రంజిత్ రెడ్డి,సీనియర్ నాయకులు అనుబంధ సంస్థల అధ్యక్షులు,ఆలయ కమిటీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# అటల్ జి ఆశయ సాధనకు ప్రతి ఒక్కరు కృషి చేయాలి

**-ఉమ్మడి జిల్లా ఇంచార్జ్ బిజెపి రాష్ట్ర కార్యదర్శి ఆకుల విజయ**







యాదాద్రి భువనగిరి జిల్లా (మార్చి.17)

జనసముద్రం న్యూస్ భువనగిరి:–మాజీ ప్రధాని భారతరత్న అటల్ బిహారీ వాజ్ పాయ్ జి శత జయంతి ఉత్సవ కార్యాశాల బిజెపి జిల్లా కార్యాలయంలో ఉత్సవాల జిల్లా కన్వీనర్ బడుగు జాంగిర్ అధ్యక్షతన నిర్వహించడం జరిగింది.ఈ కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా అటల్ బిహారీ శతజయంతి ఉత్సవాల ఉమ్మడి జిల్లా ఇంచార్జ్ బిజెపి రాష్ట్ర కార్యదర్శి ఆకుల విజయ మాట్లాడుతూ యాదాద్రి భువనగిరి జిల్లా ప్రాంతంలో అటల్ జి జీవిత కాలంలో ఈ ప్రాంతంలో ఎక్కడెక్కడ సందర్శించారు,జ్ఞాపకాలను సేకరిస్తూ,కవులు కళాకారులు మరియు ఆర్మీలో పని చేసినటువంటి వ్యక్తులను గుర్తించి కార్యక్రమంలో పాల్గొని విధంగా చేయాలని అన్నారు.అటల్ జి దేశానికి ఎంతో సేవ చేశారని ప్రధానిగా ప్రవేశపెట్టిన ప్రతి పథకం నిరుపేదలకు చేరిందని ప్రధానమంత్రి గ్రామీణ సడక్ యోజన పేరుతో ప్రతి గ్రామ గ్రామానికి రోడ్లు,గ్రామపంచాయతీ భవనాలు నిర్మించడం స్వర్ణ చతుర్భుజి మెగా హైవేలు,గ్రామాలు అభివృద్ధి జరిగిందని అని అన్నారు.అటల్ జి ఆశయ సాధన కోసం ప్రతి కార్యకర్త పనిచేయాలని పిలుపునిచ్చారు.మరియు ఈ కార్యక్రమం అనంతరం అటల్ జీతో కలిసి గతంలో పనిచేసిన వారిని కలవడంలో భాగంగా పులిమామిడి బాలకృష్ణా రెడ్డి,చందా ఈశ్వర్ గుప్తా,సుదగాని శ్రీశైలం లను మరియు చందుపట్ల రాంగోపాల్రావు,రంగా రాములు వారి కుటుంబ సభ్యులను వారి వారి ఇంటి దగ్గర కలిసి గత జ్ఞాపకాలు మెమరీ వేసుకొని సత్కారం చేయడం జరిగింది.ఈ కార్యక్రమంలో బిజెపి జిల్లా అధ్యక్షులు ఊట్కూర్ అశోక్ గౌడ్ మాట్లాడుతూ అటల్ జి జీవిత చరిత్రను వివరించారు.ఈ కార్యక్రమంలో అటల్ బిహారీ వాజ్ పాయ్ జయంతి ఉత్సవల కో కన్వీనర్ లు పట్నం కపిల్,కొప్పుల యాదిరెడ్డి,కే. లక్ష్మీనారాయణ,కానుకుంట్ల రమేష్,బిజెపి మాజీ జిల్లా అధ్యక్షులు పాశం భాస్కర్,బిజెపి రాష్ట్ర నాయకులు పోతంశెట్టి రవీందర్,వట్టు పల్లి శ్రీనివాస్ గౌడ్,పడాల శ్రీనివాస్,నల్ల నర్సింగ్ రావు,పట్నం రోజా శ్రీనివాస్,చంద మహేందర్ గుప్తా,సూరి లావణ్య శ్రీనివాస్,చందుపట్ల వెంకటేశ్వరరావు, రత్నపురం బలరాం,రామ గౌడ్,జనపల్లి శ్యాంసుందర్, కాసాని శ్రీనివాస్,రత్నపురం శ్రీశైలం, లింగస్వామి ,శ్రీకాంత్ ,ప్రవీణ్, ఆనంద్,మంగు నరసింహా రావు,భాస్కర్ తదితరులు పాల్గొన్నారు.



## కార్మికుడికి రావలసిన గ్రాడ్యుయేట్ ఇప్పించిన బిఆర్ టియు రాష్ట్ర కార్మిక నాయకుడు

జన సముద్రం న్యూస్ కూకట్పల్లి ప్రతినిధి మార్చ్ 18

కూకట్ పల్లి నియోజకవర్గం ప్రశాంత్ నగర్ ఇండస్ట్రీ ఏరియాలో "క్వాలిటీ ఇంజనీరింగ్ కంపెనీ" లో బాబర్ సింగ్ యాదవ్ అనే కార్మికుడు గత కొన్ని సంవత్సరాల నుంచి పనిచేసేవారు, కొన్ని అనివార్య కారణాలవల్ల క్వాలిటీ ఇంజనీరింగ్ కంపెనీలో మానేయడం జరిగింది... బాబర్ సింగ్ యాదవ్ అనే కార్మికుడికి గ్రాడ్యుయేట్ 50,000/- వేల రూపాయలు రావాల్సి ఉండగా అవి ఇవ్వకపో వడంతో పలుమార్లు కంపెనీ యజమాన్యాన్ని అడిగి అడిగి విసుగు చెందిన కార్మికుడు తనకు తెలిసిన కార్మికుల ద్వారా బిఆర్ టియు రాష్ట్ర కార్మిక నాయకుడు శ్రమశక్తి అవార్డు గ్రహీత రవిసింగ్ గురించి తెలుసుకొని తన ఆఫీస్ వద్దకు వచ్చి తనకు జరిగిన అన్యాయం గురించి వివరించారు.. వెంటనే స్పందించిన కార్మిక నాయకుడు రవిసింగ్ హుటాహుటిన కంపెనీ వద్దకు బయలుదేరి కంపెనీ యజమాన్యంతో పలుమార్లు చర్చించి కార్మికుడికి బాబర్ సింగ్ యాదవ్ కు రావలసిన గ్రాడ్యుయేట్ 50,000/- వేల రూపాయలు ఇప్పించడం జరిగింది...కార్మికుడు బాబర్ సింగ్ యాదవ్, మాట్లాడుతూ నాకు న్యాయం చేసిన కార్మిక నాయకుడు రవిసింగ్ కి ప్రత్యేక ధన్యవాదాలు



## మంచినీటి సమస్యపై జలమండలి జనరల్ మేనేజర్ ని కలిసిన కార్పొరేటర్

జనసముద్రం న్యూస్ కూకట్పల్లి ప్రతినిధి మార్చి 18

కూకట్ పల్లి ఫతేనగర్ డివిజన్ లో వివిధ కాలనీ మరియు బస్తీలో పర్యటిస్తున్నప్పుడు ప్రజల నుంచి మంచినీటి సరఫరా విషయంలో లో ప్రెషర్ సమస్య ఉందని స్థానికులు కార్పొరేటర్ దృష్టికి తీసుకురావడం జరిగింది దాన్లో భాగంగా సోమవారం నాడు కార్పొరేటర్ పండాల సతీష్ గౌడ్ జలమండలి జనరల్ మేనేజర్ ప్రభాకర్ ని కలిసి డివిజన్లో గతంలో ఏ విధంగానైతే వాటర్ ప్రెషర్ తో వస్తుందో పైనుండి అదేవిధంగా డివిజన్ల వారీగా సప్లైలకు ఆటంకం లేకుండా లో ప్రెజర్ సమస్య రాకుండా సమస్యని పరిష్కరించాలని కోరడం జరిగింది జనరల్ మేనేజర్ ప్రభాకర్ స్పందిస్తూ ఏజీఎం మరియు మేనేజర్లతో చర్చించి సమస్య తలెత్తకుండా ప్రెషర్తో కూడిన మంచినీరు సరఫరా అయ్యేలా చర్యలు తీసుకుంటామని హామీ ఇవ్వడం జరిగింది ఈ కార్యక్రమంలో డివిజన్ అధ్యక్షులు కంచి బిక్షపతి, సురేంద్ర నాయుడు, కిరణ్ ముదిరాజ్, పాల్గొన్నారు



## మెయిన్ రోడ్స్ ప్లాట్స్ ఓనర్స్ అసోసియేషన్ అధ్యక్షులు సంజీవరెడ్డి ఆధ్వర్యంలో సమావేశం

**-హాజరైన మేడ్చల్ నియోజకవర్గం ఇంచార్జ్ వజ్రేష్ యాదవ్**

మేడ్చల్ మల్కాజ్ గిరి జిల్లా (మార్చి.17)

జనసముద్రం న్యూస్ దమ్మాయిగూడ మున్సిపాలిటీలోని తిరుమల గార్డెన్స్ లో మెయిన్ రోడ్స్ ప్లాట్స్ ఓనర్స్ అసోసియేషన్ అధ్యక్షులు ఏనుగు సంజీవ రెడ్డి ఆధ్వర్యంలో నిర్వహించన సమావేశానికి హాజరైన మేడ్చల్ నియోజకవర్గం ఇంచార్జ్,టిపిసిసి ఉపాధ్యక్షులు తోటకూర వజ్రెష్ యాదవ్.అనంతరం దమ్మాయిగూడలో 100 ఫీట్ల రోడ్డు మంజూరు కావడంతో దానిని 100 ఫీట్ల నుండి 80 ఫీట్ల వరకు మార్చమని మెయిన్ రోడ్డు ప్లాట్స్ యజమానులు కోరగా దీనిపై రాష్ట్ర సీఎం దృష్టికి తీసుకెళ్తా అని తోటకూర వజ్రెష్ యాదవ్ వారికీ హామీ ఇవ్వడం జరిగింది.ఈ కార్యక్రమంలో దమ్మాయిగూడ మున్సిపల్ కమిషనర్ నాగమణి,దమ్మాయిగూడ కాంగ్రెస్ పార్టీ మున్సిపాలిటీ అధ్యక్షులు ముప్పు రామరావు,దమ్మాయిగూడ మున్సిపాలిటీ మాజీ వైస్ చైర్మెన్ నరేందర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.



## బాధిత కుటుంబానికి ఆర్థిక సహాయం చేసిన బిఆర్ఎస్ నాయకులు

జన సముద్రం న్యూస్ చిన్న శంకరంపేట మండలం మార్చి 17 మెదక్ జిల్లా

చిన్న శంకరంపేట మండలం చందాపూర్ గ్రామానికి చెందిన పడాల నర్సింలు గుండెపోటుతో మరణించగా స్థానిక బిఆర్ఎస్ నాయకుల ద్వారా విషయం తెలుసుకున్న మెదక్ మాజీ ఎమ్మెల్యే పద్మ దేవేందర్ రెడ్డి పడాల నర్సింలు అంత్యక్రియలకు 5000 రూ. ఆర్థిక సాహాయం అందించారు. ఈ కార్యక్రమంలో గ్రామ తాజా మాజీ సర్పంచ్ పడాల రామాదేవి శ్రీనివాస్, నాయకులు కృష్ణగౌడ్,పెంటయ్య, నర్సింలు యాదగిరి, బాలరాజ్ గౌడ్, ప్రభాకర్, తదితరులు పాల్గొన్నారు.



## వాడ బలిజ కులాన్ని రాష్ట్ర ప్రభుత్వం గుర్తించాలి - అచ్చునూరి కిషన్

జనసముద్రం న్యూస్ వెంకటాపురం మార్చి 17:సోమవారం వెంకటాపురం మండల కేంద్రంలో వాడ బలిజ సేవా సంఘం అధ్వర్యంలో సమావేశం ఏర్పాటు చేయడం జరిగింది. ఈ సమావేశానికి తీన్మార్ మల్లన్న టీమ్ రాష్ట్ర కమిటీ సభ్యుడు అచ్చునూరి కిషన్ మాట్లాడుతూ... ఈ మధ్య కాలంలో రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన కులగణన లెక్కలను, కులాల వారిగా తెలియపరచి, తెలంగాణ రాష్ట్రంలోనీ గోదావరి పరివాహక ప్రాంతం అయిన భద్రాద్రి కొత్తగూడెం జిల్లా నుంచి మొదలు, ఆసిఫాబాద్ జిల్లా వరకు దాదాపు రెండు లక్షల పైచిలుకు జనాభా కలిగిన వాడ బలిజ కులస్తులు ఉన్నారని, రాష్ట్ర ప్రభుత్వం వారిని గుర్తించి అందుకోవాలని, ప్రభుత్వంలో వారికి రావాల్సిన వాటాను జనాభా ప్రాతిపదికన కేటాయించాలని అన్నారు. అలాగే తీన్మార్ మల్లన్న చేస్తున్న బీసీ ఉద్యమానికి వాడ బలిజ సేవా సంఘం సంపూర్ణ మద్దతు తెలియజేస్తుదని దర్ర దామోదర్ తెలిపారు. ఈ కార్యక్రమంలో వాడ బలిజ సేవా సంఘం రాష్ట్ర అధికార ప్రతినిధి తోట మల్లికార్జున్, రాష్ట్ర ఉపాధ్యక్షులు గంగూరి రమణయ్య, గార ఆనంద్, రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ బొల్లె భాస్కర్, ముత్తబోయిన ప్రసాద్, బొల్లె రమేష్, విక్రమ్, రజీనికాత్, నాగరాజు తదితరులు పాల్గొన్నారు.



## ఆదిలాబాద్ జిల్లా ఎస్పీని కలిసిన మాదిగ జేఏసీ నాయకులు

ఖానాపూర్ నియోజకవర్గం జనసముద్రం న్యూస్ మార్చి 17

అదిలాబాద్ జిల్లా నూతన ఎస్పీగా బాధ్యతలు స్వీకరించిన అఖిల్ మహాజన్ ను సోమవారం రోజున మాదిగ జేఏసీ నాయకులు కలిశారు. ఈ సందర్భంగా ఎస్పీని శాలువాతో సత్కరించి అంబేద్కర్ చిత్రపటాన్ని బహుకరించారు. ఎస్సీ ఎస్టీ అట్రాసిటీ కేసులలో సత్వరం న్యాయం జరిగే విధంగా చూడాలని కోరారు. పట్టణంలో అవసరం ఉన్నచోట ట్రాఫిక్ సిగ్నల్ ఏర్పాటు చేయాలన్నారు. అదిలాబాద్ మాదిగ జేఏసీ జిల్లా అధ్యక్షులు మనోజ్. నక్క రాందాస్. ప్రసన్నకుమార్. గంగాధర్. నరసింహులు తదితరులు పాల్గొన్నారు.



## గిరిజన ప్రజల సమస్యల పరిష్కారానికి త్వరితగతిన చర్యలు చేపట్టాలి

### ఐటీడీఏ ఏవో దామోదర్ స్వామి

ఖానాపూర్ నియోజకవర్గం జన సముద్రం న్యూస్ మార్చి 17

గిరిజన ప్రజల సమస్యల పరిష్కారానికి త్వరితగతిన చర్యలు చేపట్టాలని ఐటీడీఏ ఎఓ దామోదర్ స్వామి అధికారులను సూచించారు. సోమవారం ఉట్నూర్ ఐటీడీఏ కార్యాలయ సమావేశ మందిరంలో నిర్వహించిన ప్రజావాణిలో వివిధ ప్రాంతాల నుండి వచ్చిన ప్రజల సమస్యల అర్జీలను స్వీకరించారు. పింఛన్, రెండుపడక గదుల ఇండ్లు, స్వయం ఉపాధి పథకాల మంజూరు, వ్యవసాయ, రెవెన్యూ శాఖలకు సంబంధించిన సమస్యలు పరిష్కరించాలని ప్రజలు దరఖాస్తులు సమర్పించారు. సమస్యల పరిష్కారానికి వెంటనే చర్యలు తీసుకోవాలని ఎవో సంబంధిత శాఖల అధికారులను ఆదేశించారు. ఈ ప్రజావాణిలో ఎపిఓ పీవి టి జీ మిశ్రమ మనోహర్ ,ఈ ఈ తనజీ ఏఓ దామోదర్ స్వామి , మేనేజర్ శ్యామల డిపిఓ ప్రవీణ్ జేడీఎం నాగభూషణం , అధికారులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



## సౌంటే పీర్ దర్గా లొ ఇఫ్తార్ విందు

జన సముద్రం న్యూస్ జిల్లా ప్రతినిధి

భువనగిరి పట్టణం లోని స్థానిక హైదరాబాద్ చౌరస్తా వద్ద సౌంటే పీర్ దర్గా లొ ఇబ్రహీం బియబాని గారి ఆధ్వర్యంలో ఈ కార్యక్రమం నిర్వహించడం జరిగింది ఈ కార్యక్రమం లొ ముఖ్య అతిగా గ్రంధాలయం చైర్మన్ అవైస్ చిస్తీ గారు పాల్గున్నారు ఈ సందర్భంగా వారు మాట్లాడు తు ఇఫ్తార్ విందు కార్యక్రమం నిర్వహించడం చాలా సంతోషం కరం అని తెలిపారు ఈ కార్యక్రమం అమీన్ మైమన్. షరీఫ్. షైక్ మీరా. ఎండీ సలీం. అయ్యాబ్. వహిద్. జావీద్ కద్రి. నసీర్. తదితరులు పాల్గున్నారు.

## హాస్టల్లో మౌలిక వసతులు కల్పన మేస్ చార్జీల పెంపు కాంగ్రెస్ ప్రభుత్వం హయంలో జరిగింది

### కాంగ్రెస్ పార్టీ జిల్లా అధికార ప్రతినిధి పసుపుల చంటి



ఖానాపూర్ నియోజకవర్గం జనసముద్రం న్యూస్ మార్చి 17

తెలంగాణ రాష్ట్ర ఉన్నత చట్టసభ అసెంబ్లీ సాక్షిగా బోథ్ నియోజకవర్గ శాసనసభ్యులు అనిల్ జాదవ్ వాస్తవ పరిస్థితులను కప్పిపెట్టి పూర్తి అబద్దాలను మాట్లాడుతూ విలువైన శాసనసభ సమయాన్ని వృధా చేయడమే కాకుండా, శాసనసభ్యులను మంత్రులను పక్కదోవ పట్టించే ప్రత్యామ్నాయ మార్గాన్ని ఎన్నుకొని వికృత రాజకీయాలకు తెరలేపారని కాంగ్రెస్ పార్టీ జిల్లా అధికార ప్రతినిధి పసుల చంటి, వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ భోద్దు గంగారెడ్డి పేర్కొన్నారు.ఈ సందర్భంగా మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడుతూ 10 సంవత్సరాల బిఆర్ఎస్ పాలనలో సంక్షేమ వసతి గృహాలు, రెసిడెన్షియల్ పాఠశాలలు, ఆశ్రమ పాఠశాలలో అరకొర వసతులు నడుమ వెళ్లదీయాల్సిన గడ్డు పరిస్థితులు విద్యార్థులు ఎదుర్కొన్నారని కానీ ప్రస్తుతం కాంగ్రెస్ ప్రభుత్వం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గారి నాయకత్వంలో కనీస మౌలిక సదుపాయాలు కల్పిస్తూ ఆహ్లాదకర వాతావరణంలోనికి పలు గురుకులాలను మార్చామని, అదే కాకుండా ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ వ్యవస్థ తీసుకువచ్చి నియోజకవర్గంలో దాదాపు 25 వేల మంది విద్యార్థులకు ప్రయోజనం కలిగే విధంగా నిర్మాణాలు జరగబోతున్నాయని వాటికి సరిపడా నిధులు రాష్ట్ర ప్రభుత్వం విడుదల చేసిందని తెలుసుకోవాలని సూచించారు.అసెంబ్లీలో మాట్లాడుతూ ఇచ్చోడ మండల కేంద్రంలో ఆశ్రమ పాఠశాలలో చనిపోయిన విద్యార్థి లాలిత్య పాముకాటుతో మృతి చెందిందని అబద్ధాలు మాట్లాడటం విచారకరమని పోస్టుమార్టం రిపోర్టు ప్రస్తుతానికి రాలేదనిఇది ప్రజలను తప్పుదోవ పట్టించడమే కాక ఇప్పుడిప్పుడే అభివృద్ధి చెందుతున్న ఆశ్రమ పాఠశాలల మీద నమ్మకం కోల్పోయే విధంగా మాట్లాడారని మాండిపడ్డారు.వసతులు లేక పాఠశాలల గోడలు దున్నుకుతున్నారని మాట్లాడటం విడ్డూరమని ఆశ్రమ పాఠశాలలో, రెసిడెన్షియల్ పాఠశాలలో పేద ఎస్సీ ఎస్టీ బడుగు బలహీన వర్గాల పిల్లలే ఉంటారని వారిని అవమానపరిచినట్టేనని, నియోజకవర్గ విద్యార్థి లోకానికి క్షమాపణలు చెప్పాలని డిమాండ్ చేశారు. తన శాసనసభ నియోజకవర్గంలో ఏ ఒక్కరోజు కూడా సంక్షేమ హాస్టల్లో భోజనం చేయడం కానీ, బస చేయడం కానీ తెలియని ఎమ్మెల్యే అసెంబ్లీ సాక్షిగా అవాకులు చెవాకులు పేలారని వాటిని మానుకోవాలని నియోజకవర్గ ప్రజల తరఫున తాము సూచిస్తున్నట్టు తెలిపారులి ఈ కార్యక్రమంలో వ్యవసాయ మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ గొర్ల రాజు యాదవ్, షేక్ షాకీర్,కేంద్రే మదవరావు,గడ్డల నారాయణ పలువురు నాయకులు పాల్గొన్నారు.

## దెందుకూరు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో10వ తరగతి విద్యార్థులకువీడ్కోలు

**విద్యార్థులందరూ 10వ తరగతి పరీక్షల్లో అత్యధిక మార్పులు సాధించాలి**

**క్రమశిక్షణతో ముందుకు వెళ్తూ పై చదువులను చదివి ఉన్నత శిఖరాలలో ఉండాలి!**

**మండల విద్యాశాఖ అధికారి వై ప్రభాకర్**



జన సముద్రం న్యూస్ ప్రతినిధి మార్చ్ 17, ప్రతి ఒక్క విద్యార్థికి ,ఉపాధ్యాయులకు వీడ్కోలు అనేది సహజం మధిర మండల దెందుకూరు జిల్లా పరిషత్ బాలుర, బాలికల, పాఠశాల విద్యార్థిని, విద్యార్థులకు. మండల విద్యాశాఖ అధికారివైలిప్రభాకర్ ముఖ్యఅతిథిగా పాల్గొని 10వ తరగతి విద్యార్థిని విద్యార్థులకు వీడ్కోలు సమావేశాన్ని తోటి ఉపాధ్యాయులతో కలిసి సోమవారం ఏర్పాటు చేశారు, ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి మండల విద్యాశాఖ అధికారి వై ప్రభాకర్ వారు మాట్లాడుతూ, వీడ్కోలు అనేది ప్రతి ఒక్కరికి వస్తుందని విద్యార్థులందరూ 10వ తరగతి పరీక్షలలో అత్యధిక మార్కులు సాధించి మీ తల్లిదండ్రులకు మీకు చదువు చెప్పిన ఉపాధ్యాయిని ఉపాధ్యాయులకు మన పాఠశాలలకు మంచి పేరు ప్రఖ్యాతాలను తీసుకురావాలనివారు విద్యార్థులకు సూచించారు. అలాగే రేపటి పై చదువులకు వెళ్లాలంటే మీరు రాసే పదవ తరగతి పరీక్షల్లో వచ్చే మార్పులే అవసరం పడతాయని, అందుకు ప్రతి ఒక్క విద్యార్థి పరీక్షల్లో అధిక మార్కులను సాధించాలని మంచి మార్కులు వస్తే కాలేజీలో ఫ్రీ సీట్లు వస్తాయని, పరీక్షలకు సమయం దగ్గర పడుతున్నందున సమయాన్ని వృధా చేయకుండా క్రమశిక్షణతో కూడిన చదువును చదువుకొని పరీక్షలు రాసి మీ పాఠశాలకు మీ , గ్రామానికి మీ తల్లిదండ్రులకు మంచి పేరును తీసుకురావాలని తన ప్రసంగం ద్వారా తెలిపారు. అలాగే పాఠశాలవిద్యార్థులు స్టేజిలపై ఆటపాటలతో పాఠశాల తోటి విద్యార్థులను పాఠశాల ఉపాధ్యాయ బృందాన్ని అబ్బురపరిచారు. ఈ సందర్భంగా వీడ్కోలు పొందుతున్న పదవ తరగతి విద్యార్థిని, విద్యార్థులు మాట్లాడుతూ, మా ఉపాధ్యాయులను మా పాఠశాలను వదిలి వెళ్లాల్సి వస్తుందని మేము అనుకోలేదని, మా ఉపాధ్యాయులు మాకు విద్యను బోధించడం కోసం ఎంతో కృషి చేశారని మేము అల్లరి చేసిన వాళ్లు భరించి మమ్మల్ని వాళ్ళ పిల్లల మాదిరిగా చూశారని అందుకు మా ప్రధానోపాధ్యాయులు ఉపాధ్యాయిని ఉపాధ్యాయులకు ప్రత్యేకంగా చేతులు జోడించి ధన్యవాదాలు తెలుపుతున్నామని, అలాగే పరీక్షల్లో మంచి మార్కులు సాధించి పై చదువుల్లో మంచిగా చదువుకొని మంచి పేరు ప్రఖ్యాతలు తెచ్చుకుంటామని అన్నారు. మండల విద్యాశాఖ అధికారి వై ప్రభాకర్ వారు మాట్లా డుతూ, పిల్లలు పాఠశాలను వదిలి వెళ్తున్నారంటే తమకు కూడా చాలా బాధగా ఉందని ఎక్కడ ఉన్నా మా సొంత పిల్లలా మేము భావిస్తామని వాళ్లు మంచి స్థానంలో ఉన్న రోజే మేము చాలా ఆనందపడతామని వీడ్కోలు పొందుతున్న వాళ్ల పిల్లల్ని ఆశీర్వదించారు.ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు ముువ్వ వెంకటేశ్వరరావుఉపాధ్యాయ బృందం అమ్మ ఆదర్శ పాఠశాల చైర్మన్ గుగ్గిళ్ళ కామేశ్వరి. విద్యార్థినీ విద్యార్థులు వారి తల్లిదండ్రులు పాల్గొన్నారు.

## గౌరవ ఉపాధ్యాయ వృత్తిని చేస్తున్న ప్రతీ ఒక్కరికీ నా హృదయపూర్వక వందనాలు

**చాలామందికి 10 వ తరగతి పరీక్షల ఇన్విజిలేషన్ డ్యూటీ ఆర్డర్ కాపీలు అందాయి.**

**నాదో చిన్న విన్నపం కాస్త పరిశీలించగలరు**

ఖానాపూర్ నియోజకవర్గం జనసముద్రం న్యూస్ మార్చి 17 దశాబ్దాలుగా ఉపాధ్యాయ వృత్తి అనేది అన్నీ చోట్లా పూజించబడుతూ వచ్చింది. అయితే నేడు అనేక చోట్ల ఆది చాలా దీనస్థితికి అనగా చదువు నేర్చుకునే పిల్లల దగ్గరనుండి వారి తల్లిదండ్రుల వరకు చులకనై ప్రతినిత్యం నిందించబడుతోంది.చాలా మంది పిల్లలు చదవడం మానేసి, మొబైల్ లో వీడియో గేమ్ లు, పోర్నోగ్రఫీలు, ఒన్ సైడ్, టు సైడ్ హెయిర్ కటింగ్ లు, బీడీలు, సిగరెట్లు, మత్తు పదార్థాలు, అమ్మాయిల తో చాటింగ్ లు, ఇంస్టాగ్రామ్ రీల్స్, ప్రేమ వ్యవహారాలు, ఉపాధ్యాయులకు కించపరిచే పద్ధతులు, తరగతి గదిలో తలపొగరు సమాధానాలు, ఉపాధ్యాయులను అగౌరవ పరచడం వంటి అనేక చెడు మరియు టైం పాస్ విషయాలకు అలవాటు పడ్డారు.ఉపాధ్యాయులకు ఇటువంటి విషయాలలో చిక్కుకున్న పిల్లల వలన చాలా అగచాట్లు ఎదురవుతున్నాయి.పాఠశాల వాతావరణం మారిపోయింది. విద్యార్థులు, ఉపాధ్యాయుల మధ్య అనుబంధాలు మలినమైపోయాయి.ఇలా బరితెగించిన పిల్లలను దారిలో పెట్టడానికి వాళ్ళ తల్లిదండ్రులకు తెలియపరచి సరిచేద్దాం అనుకుంటే తల్లీదండ్రులు టీచర్ల మీదకి తిరుగబడుతున్నారు. వీళ్ళను ఏమీ చేయలేక పాఠాలు సరిగ్గా చెప్పలేక ఆత్మ వంచనతో అసంతృప్తితో ప్రతి రోజూ నలిగిపోతున్న ఉపాధ్యాయులు కోకొల్లలు.ఈ మధ్యన, నిన్న విజయనగరం జిల్లాలో పెంట హై స్కూల్ ప్రధానోపాధ్యాయులు గుంజీలు,ఈరోజు ఇంకో ఉపాధ్యాయుడు కర్రతో తన చేతి మీద కొట్టుకుంటున్న దెబ్బలు వీడియో ఇలాచాలా వైరల్ అవుతున్నాయి.ఉపాధ్యాయులంటే అందరికీ చాలా చులకన



అయిపోయారు.పిల్లలు ని ఏం చేయలేమా ??? సరిదిద్దలేమా.. ...????పరిస్థితి ని మార్చలేమా ???? మా ర్చొచ్చు... . ఓ సారి ఆలోచించండి.....2025 విద్యాసంవత్సరానికి జరుగుచున్న 10 వ తరగతి పరీక్షల్లో ఒక్క మంచి మార్పుకొరకు ఓ గట్టి అడుగు వేసినట్లయితే అంతా మార్చవచ్చు.మనలో ఒకరు విద్యార్థులు అందరి ముందు వారిలో మార్పు కొరకు సాష్టాంగ పడుతున్నారు. ఇది మనందరికీ జరిగిన ఓ పెద్ద అవమానం. ఇది ఒక్క విషయం మాత్రమే అనికాదు రాష్ట్ర ఎనిమిది దిక్కుల్లో ప్రతీ చోటా ఏదో ఒక సంఘటన ప్రతి గంటకు జరుగుతూనే ఉంది.వీటికి కారణం పిల్లలు ఎలా ప్రవర్తించినా వాళ్ళను శిక్షించి సరి చేసే వాళ్లు లేక. మనం శిక్షించకుండా ఎన్నో అడ్డంకులు ఉండడం. అయితే పిల్లలను అలానే 10 దాటనిస్తే సమాజానికి చాలా ప్రమాదం. వెనుక వచ్చే తరాలు వీరినే ఆదర్శం గా తీసుకున్న ఆశ్చర్యపడాల్సిన పనిలేదు .కాబట్టి ఈ 10 వ తరగతి ఎగ్జామ్స్ లో ఉపాధ్యాయులు ఏం చేయగలరో ఓ సారి విద్యార్థి లోకానికి తెలియపరిస్తే అటువంటి పిల్లలలో ఎంతైనా మార్పురావడానికి అవకాశం ఉంది. ఇన్విజిలేషన్ చేయునప్పుడు విద్యార్థుల నుండి మనకు జరుగుతున్న అవమానాలను ఓ సారి గుర్తుకు తెచ్చుకోండి. వారి తలపొగరుతో మనకు తల పోట్లు తెప్పించిన సందర్భాలను గుర్తుకు తెచ్చుకోండి. ఇన్విసిలేషన్ చేయునప్పుడు ప్రతిరోజూ తరగతి గదిలో మన తలను గిర్రున తిరిగేలా చేసిన వారి తలలను పక్కకు తిరుగనివ్వకండి.తమ వేషధారణతో ఒళ్ళు మంటపుట్టించిన వారికిఒంట్లో చదివితేనే రాయగలం అనే భయం పుట్టేలా చిట్టీలు పట్టుకోండి. చదువు సంస్కారం వద్దనుకున్న కలుపుమొక్కలను ఏరేయండి.స్కూల్ రిజల్ట్ పడిపోతుందేమో అని లేక ఇతరత్రా బెదిరింపులకో లేక ప్రలోభాలకో లొంగకుండా ఇన్విజిలేటర్ అంటే ఎవరో కాదు సంవత్సరం అంతా తాము విచక్షణ లేకుండా వేధించిన ఉపాధ్యాయుడే అని గ్రహించేలా చేయండి. చదువు ఉన్నతమైనదని, దానిని బోధించువారు తమ మంచి కోరే వారిలో మొదటి వారని తమను ఉన్నతమైన వారుగా తీర్చిదిద్దే వారని తెలిసొచ్చేల చేయండి. ఎందుకంటె ఉపాధ్యాయులు విద్యార్థులను సరి చేయగల మనకున్న ఒకేఒక మార్గం ఇదే.నేటి మన ప్రభుత్వం విద్యార్థులకు రాయడం చదవడం అన్నవి సొంతం గా రావని, వచ్చే విద్యాసంవత్సరం లో మొదటగా ఇటువంటి విషయాలపైన ద్రుష్టి సారించబోతున్నామని తెలిపిన సంగతి అందరికీ తెలిసిందే... కాబట్టి ఎటువంటి అరమరికలు లేకుండా ఇన్విజిలేషన్ చేయండి.ఉపాధ్యాయులు భావి భారత నిర్మాతలుమొక్కై వంగని వంగదు కనుక దేశంలో భవిష్యత్తు కలుపు మొక్కలను ఈరోజు ఏరివేసే ప్రయత్నం చేయండిఉపాధ్యాయ వృత్తికి నిజమైనగౌరవాన్ని తీసుకువచ్చే ప్రయత్నం చేయండిఒక సామాన్య సగటుమనిషిజిమీజి యాదగిరి శేఖర్ రావు



## పరిసరాల పరిశుభ్రత తోనే వంటి వ్యాధులు దూరం.

### అవగాహన కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ సమ్మయ్య.

జనసముద్రం న్యూస్:(మార్చి 17) హుజురాబాద్.

పరిసరాల పరిశుభ్రతతోనే అంటూ వ్యాధులు దూరమవుతాయని హుజురాబాద్ మున్సిపల్ కమిషనర్ సమ్మయ్య పేర్కొన్నారు. ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ప్రవేశపెట్టిన స్వచ్ఛ సర్వేక్షన్ 2025 కార్యక్రమంలో భాగంగా సోమవారం హుజరాబాద్ పట్టణంను స్వచ్ఛ హుజురాబాద్ గా తీర్చి దిద్దుటకు గాను ప్రజలందరూ కూడా చెత్తను రోడ్లపై వేయకుండా పరిసరాల పరిశుభ్రతను పాటించాలని పురపాలక సంఘం కమిషనర్ సమ్మయ్య పేర్కొన్నారు. పట్టణంలోని 22వ వార్డులో తడి పొడి చెత్తను వేరు చేయడం వలన కలిగే ప్రయోజనాల గురించి వార్డ్ ప్రజలకు అవగాహన కల్పించారు. 22వ వార్డు తాజా మాజీ కౌన్సిలర్ పైళ్ళ వెంకటరెడ్డి,సామాజిక కార్యకర్త వర్దినేని రవీందర్రావు మాట్లాడుతూ వార్డు ప్రజలు కాలుష్య రహిత చిత్త రహిత వార్డుగా నిలిపేందుకు సహకరించాలని కోరారు.ఈ కార్యక్రమంలో కమిషనర్ సమ్మయ్య 22వ వార్డు తాజా మాజీ వార్డ్ సభ్యులు పైళ్ల వెంక రెడ్డి,సానిటరీ ఇన్స్పెక్టర్ కిషన్ రావు,సానిటరీ జవాన్ రొంటాల సుధీర్ 22వ వార్డు ప్రజలు మరియు పురపాలక సంఘ పారిశుద్ధ్య సిబ్బంది పాల్గొన్నారు.





## పదవ తరగతి విద్యార్థులకు ప్యాడ్లు,పెన్నులు,జమెంటరీ బాక్స్ లు అందచేసిన బిఆర్ఎస్ గ్రామశాఖ అధ్యక్షులు పాశం మహేష్

యాదాద్రి భువనగిరి జిల్లా (మార్చి.17)

జనసముద్రం న్యూస్ భువనగిరి మండలం కూనూరు గ్రామంలో సోమవారం రోజున జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో పదవ తరగతి విద్యార్థిని,విద్యార్థులకు వీడ్కోలు సమావేశం నిర్వహించిన సందర్భంగా ప్రధానోపాధ్యాయులు,ఉపాధ్యాయిని,ఉపాధ్యాయుల కోరిక మేరకు మన స్కూల్లో ఉన్నా పదవ తరగతి విద్యార్థిలకు ఫైనల్ పరీక్ష రాయడానికి తన వంతుగా సహాయ సహకారంగా ప్యాడ్లు,పెన్నులు,జమెంటరీ బాక్స్ లు అందచేసిన బిఆర్ఎస్ పార్టీ గ్రామశాఖ అధ్యక్షులు పాశం మహేష్.ఈ కార్యక్రమములో పాశం మహేష్ మాట్లాడుతూ పరీక్షకు సిద్దం అయిన విద్యార్థి,విద్యార్థులకు తగిన సలహాలు సూచనలు ఇవ్వడం జరిగింది.అనంతరం ప్రధానోపాధ్యాయులు,ఉపాధ్యాయిని,ఉపాధ్యాయులు కలిసి బిఆర్ఎస్ పార్టీ గ్రామశాఖ అధ్యక్షులు పాశం మహేష్ ని శాలువాతో సన్మానం చేసి కృతజ్ఞతలు తెలియచేశారు.ఈ కార్యక్రమంలో పాఠశాల విద్యార్థిని,విద్యార్దులు పాల్గొని విజయవంతం చేసారు.

జనసముద్రం న్యూస్
ప్రతి అక్షరం జనం కోసం
మంగళవారం 18 మార్చి,2025

## వర్గీకరణ పై సీఎం రేవంత్ రెడ్డి ఇచ్చిన హామీని నిలబెట్టుకోవాలి.. ఎమ్మార్పీఎస్ ఎం.ఎస్.పి నేతల డిమాండ్..

జనసముద్రం న్యూస్:(మార్చి 17)హుజురాబాద్.
పద్మశ్రీ మందకృష్ణ మాదిగ ఆదేశానుసారం వర్గీకరణ పై ముఖ్యమంత్రి ఇచ్చిన మాట నిలబెట్టుకుని అన్ని ఉద్యోగాల్లో వర్గీకరణను అమలు చేయాలని డిమాండ్ చేస్తూ హుజురాబాద్ తహసిల్దార్ కార్యాలయం ఎదుట ఎమ్మార్పీఎస్,ఎంఎస్పి ఆధ్వర్యంలో జరుగుతున్న నిరసన దీక్ష సోమవారం ఆరవ రోజుకు చేరాయి.ఈ దీక్షలో పాల్గొన్న ఎంఎస్పి జాతీయ ఉపాధ్యక్షుడు రుద్రారపు రామచంద్రం మాట్లాడుతూ మాదిగల సూర్యుడు మందకృష్ణ మాదిగ 30 ఏళ్ల పోరాటం అమరుల త్యాగఫలం ఫలితంగా ఇచ్చిన సుప్రీంకోర్టు తీర్పు అనుసరించి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అన్ని ఉద్యోగాల్లో వర్గీకరణ అమలు చేస్తానని అసెంబ్లీలో ఇచ్చిన మాటను నిలబెట్టుకోవాలని డిమాండ్ చేశారు.కాంగ్రెస్ పార్టీ ప్రజలకు ఇచ్చిన గ్యారెంటీలను ఎలాగైతే అమలు చేస్తుందో అదే విధంగా అసెంబ్లీ సాక్షిగా ముఖ్యమంత్రి ఇచ్చిన మాటను నిలబెట్టుకొని మాదిగలకు న్యాయం చేయాలని పిలుపునిచ్చారు వర్గీకరణ చట్టం వచ్చేంతవరకు



తెలంగాణ రాష్ట్రం మొత్తంగా వర్గీకరణ ఉద్యమం జరుగుతుందని హెచ్చరించారు.ఈ దీక్షలో ఎంఎస్పి జిల్లా అధ్యక్షుడు తునికి వసంత్,కాంగ్రెస్ పార్టీ అధికార ప్రతినిధి,మాల మహానాడు రాష్ట్ర నాయకులు సొల్లు బాబు,ఎమ్మార్పీఎస్ సీనియర్ నాయకులు తునికి సమయం,ఎర్ర శ్రీధర్,మహమ్మద్ రఫీ, ఆందాసి నారాయణ,వేల్పుల భాస్కర్,అంకదాసరి తిరుపతి తదితరులు పాల్గొన్నారు.

## మహబూబాబాద్ సీనియర్ సివిల్ జడ్జి కోర్టు, ఏ జి పి ( అసిస్టెంట్ గవర్నమెంట్ ప్లీడర్) (ఏ జి పి) గా ఆరెల్లి శ్రీనివాస్ ను నియమిస్తూ ఉత్తర్వులు జారీ చేసిన రాష్ట్ర ప్రభుత్వం.

మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి
జనసముద్రం న్యూస్ మార్చి 17
మహబూబాబాద్ జిల్లా మహబూబాబాద్ మండలం మహబూబాబాద్ మున్సిపాలిటి అనంతారానికి చెందిన ఆరెల్లి శ్రీనివాస్ గత పందొమ్మిది సంవత్సరాలుగా లాయర్ గా సివిల్ మరియు క్రిమినల్ కేసులు వాదిస్తూ మహబూబాబాద్ కోర్టు నందు పనిచేస్తున్నారు.ప్రభుత్వం తాజాగా విడుదల చేసిన ఉత్తర్వులలో మహబూబాబాద్ సీనియర్ సివిల్ జడ్జి కోర్టులో అసిస్టెంట్ గవర్నమెంట్ ప్లీడర్ మహబూబాబాద్ కోర్టు నందు ఆరెల్లి శ్రీనివాస్ ను ప్రభుత్వం నియమించడంతో వీధుల్లో చేరారు.గత



పందొమ్మిది సంవత్సరాలుగా అనేకమంది నిరుపేదలకు ఎన్నో విధాల ఆదరిస్తూ తన వంతు సాయంగా ఉచితంగా అనేక కేసులను పరిష్కరించారు. రాబోవు కాలంలో తన వంతు బాధ్యతగా అటు ప్రభుత్వానికి ఇటు ప్రజలకు తన వంతు బాధ్యతగా సేవ చేయడమే తన కర్తవ్యం అంటు మీడియాకు తెలిపారు.
ప్రభుత్వం తనను గుర్తించి అసిస్టెంట్ గవర్నమెంట్ ప్లీడర్ గా బాధ్యతలు అప్పగించిన ప్రభుత్వానికి మరియు న్యాయవాదులు,తోటి కోర్టు కార్యాలయ ఉద్యోగులు శుభాకాంక్షలు అనంతరం కుటుంబసభ్యులు,బంధుమిత్రులు,స్నేహితులు తదితరులు ఆరెల్లి శ్రీనివాస్ ను అభినందించారు.

## అసెంబ్లీ లో సంక్షేమ పథకాలపై గళం విప్పిన ప్రభుత్వ విప్ ఆలేరు ఎమ్మెల్యే శ్రీ బీర్ల అయిలయ్య

జనసముద్రం న్యూస్ జిల్లా ప్రతినిధి
అసెంబ్లీలో గళం విప్పిన బీర్ల ఐలయ్య ప్రభుత్వ విప్
భారత దేశంలో పాలించిన ప్రధాన మంత్రుల కంటే ఈ పది సంవత్సరాల్లో ప్రధాన మంత్రి మోడీ గారు130 లక్షల కోట్ల అప్పులు చేశారు.
బీసీ అంశం మాట్లాడమంటే మోడీ అంశం గురించి మాట్లాడటం ఏంటి.



ఇంత అప్పు చేసి భారతదేశాన్ని ఎక్కడ తాకట్టు పెట్టాలని చూస్తున్నారని అన్నారు..
మా రాహుల్ గాంధీ భారత్ జోడో యాత్ర ద్వారా బీసీ కులగణన చేయాలనే సంకల్పన్నీ మా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నెరవేర్చారు.
మా రాహుల్ గాంధీ ప్రధాన మంత్రి అయితే ప్రతి రాష్ట్రంలో కులగణన జరిగేది.
కులగణన వల్ల ప్రతి కుటుంబము యొక్క వివరాలు ఎక్స్ రే లాగా సమాచారం ఉంటుందని కులగణన చెప్పటడం జరిగింది.రేవంత్ రెడ్డి బీసీ ల గురించి ఆలోచించి బీసీ బిల్లు ప్రవేశపెడుతున్న సందర్భంలో బీసీ ల కోసం మాట్లాడకుండా మోడీ గారి గురించి ఎలా మాట్లాడుతారు.
గత పది ఏళ్లలో బీసీలను అనగదొక్కారు.ఇప్పుడు బీసీ బిల్లు పై చర్చలో కూడా బీసీల కోసం మద్దతు ఇవ్వకపోవడం ఏంటని అన్నారు.
రేవంత్ గారి చేసిన బీసీ కులగణనకు మా మంత్రి పొన్నం ప్రభాకర్ ప్రవేశపెడుతున్న బిల్లుకు మద్దత్తు ఇవ్వాలన్నారు.

## టీ యు డబ్ల్యూ జే ఐ జేయు ఆధ్వర్యంలో డి పి ఆర్ ఓకు సన్మానం. శాలువా కప్పి పుష్పగుచ్చం ఇచ్చి మెమొంటో అందజేసిన కలెక్టర్ హనుమంతరావు.యూనియన్ ప్రతినిధులు..

యాదాద్రి బోనగిరి జిల్లాబీ జనసముద్రం జిల్లా ప్రతినిధి:
అంతర్జాతీయ మహిళా దినోత్సవం పురస్కరించుకుని టియుడబ్ల్యూజే( ఐజేయు) ఆధ్వర్యంలో యాదాద్రి భువనగిరిజిల్లాపౌరసమాచారఅధికారియు.అరుంధతినిసోమవారం కలెక్టరేట్లో ఘనంగా సన్మానించారు.
ఈ సందర్భంగా పుష్పగుచ్చం అందజేసి శాలువా కప్పి మెమొంటోను జిల్లా కలెక్టర్ హనుమంతరావు చేతుల మీదుగా శాలువా కప్పి పుష్పగుచ్చం, మెమెంటో అందజేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ మహిళా జిల్లా అధికారిని టి యు డబ్ల్యూ జే ఐ జే యు ఆధ్వర్యంలో సన్మానించి గౌరవించడం యూనియన్ ని అభినందించారు. ఈ కార్యక్రమంలో రెవెన్యూ జిల్లా అదనపు కలెక్టర్ వీరారెడ్డి జెడ్పి సీఈవో శోభారాణి, డి ఆర్ డి ఓ నాగిరెడ్డి, డిప్యూటీ కలెక్టర్ జయశ్రీ, టీయూడబ్ల్యూజే జిల్లా అధ్యక్షులు యంబ నర్సింహులు, జిల్లా ప్రధాన కార్యదర్శి పోతం శెట్టి కరుణాకర్ ,స్టేట్



కౌన్సిల్ మెంబర్, అక్రిడేషన్ కమిటీ మెంబర్ వెలిమినేటి జహంగీర్, ఎలక్ట్రానిక్ మీడియా విభాగం అధ్యక్షులు రాయగిరి మల్లేశం, యూనియన్ నాయకులు కందుకూరు సోమయ్య,మెరుగు చెన్నయ్య కురెళ్ళ మల్లేశం, ఎండి జమాలొద్దీన్, మెరుగు అనిల్, సురేష్ గౌడ్, మహేష్ ,కిషన్,శ్రీనివాస్ చారి, మత్స్యగిరి తదితరులు జర్నలిస్టులు, వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

## పీ సీ ఆర్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో విద్యార్థులకు ప్లేట్ల పంపిణీ

ఖానాపూర్ నియోజకవర్గం
జనసముద్రం న్యూస్ మార్చి 17
జన్నారం మండలం పొనకల్ పట్టణ కేంద్రం లోని గాంధీనగర్ ప్రైమరీ స్కూల్ విద్యార్థులకు పీ సీ ఆర్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో విద్యార్థులకు ప్లేట్లను పంపిణీ చేశారు. ఫౌండేషన్ వ్యవస్థాపకులు ముడుగు ప్రవీణ్ మాట్లాడుతూ 32 మంది విద్యార్థులకు ఫౌండేషన్ ద్వారా ప్లేట్లను పంపిణీ చేశామన్నారు.
ఈఫౌండేషన్ద్వారాపలుసేవాకార్యక్రమాలునిర్వహిస్తున్నావని వెల్లడించారు. ఈ కార్యక్రమంలో ఫౌండేషన్ సభ్యులు



దుర్గం తిరుపతి, ప్రశాంత్,దేవేందర్, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## ఉచిత కంటి వైద్య శిబిరం

జనసముద్రం న్యూస్ వెంకటాపురం మార్చి 17:
వెంకటాపురం మండలంలోని ఆర్ అండ్ బి గెస్ట్ హౌస్ వద్ద సూర్య హాస్పిటల్ మహబూబాబాద్ వారి ఆధ్వర్యంలో 18 తేదీ మంగళవారం నాడు ఉదయం తొమ్మిది గంటల నుండి రెండు గంటల వరకు ఉచిత కంటి వైద్య శిబిరం ఏర్పాటు చేయడం అయినది అవసరమైన వారికి ఉచితంగా కంటి ఆపరేషన్ కూడా మహబూబాద్ లోని సూర్య హాస్పిటల్ కి తమ సొంత ఖర్చులతో తీసుకెళ్లి ఆపరేషన్ చేయించి మళ్లీ వాళ్లని తీసుకురావడం జరుగుతుంది ఆపరేషన్ చేయించుకునే వాళ్ళు ఆధార్ కార్డు దుప్పటి తమ వెంట తీసుకురావాలని అందరూ ఈ సౌకర్యాన్ని సద్వినియోగపరుచుకోవాలని డాక్టర్ మాధవరావు తెలిపారు.

## పదో తరగతి చదువులో అత్యున్నత స్థాయికి వెళ్లేందుకు పునాది

**- పదోతరగతి విద్యార్థులకు పరీక్షకు అవసరమైన పరికరాలను అందచేసిన పోనకల్ తాజా మాజీ సర్పంచ్ జక్కు భూమేష్**

ఖానాపూర్ నియోజకవర్గ
జనసముద్రం న్యూస్ మార్చి 17
ప్రతి విద్యార్థిని విద్యార్థులకు పదవ తరగతి తమ జీవితంలో అత్యంత చదువుకు వేసే అతి దృఢమైన పునాది వంటిదని పొనకల్ తాజా మాజీ సర్పంచ్ జక్కు భూమేష్ విద్యార్థులకు చెప్పారు పరీక్షకు అవసరమైన పరికరాలను అందజేస్తూ బాల్యం నుండి కళాశాలకు వెళ్లే చదువులో విద్యార్థులు ఎంతో దృఢంగా ఉండాలని వారు కోరారు ఎలాంటి అత్యుత్తమమైన చదువుకైనా స్థాయికి అయిన వెళ్లాలంటే ముందుగా పదవ తరగతిలో ఎంత దృఢంగా మైన మార్కులతో వెళితే అంతా అత్యున్నత స్థాయికి వెళ్లడానికి దాసోహ పడుతుందని వారు చెప్పారు.



పోనకల్ గ్రామంలో జిల్లా పరిషత్ సెకండరీ పాఠశాలలు గర్ల్స్ హైస్కూల్, ఆశ్రమ హైస్కూల్,బాయ్స్ హైస్కూల్ లలో పదోతరగతి చదువుతున్న విద్యార్థులకు,పదో తరగతి పరీక్షలు వుండడంతో వారికి పోనకల్ తాజా మాజీ సర్పంచ్ జక్కు భూమేష్ స్వంత ఖర్చులతో విద్యార్థులకు పాడ్స్, పెన్స్, పెన్సిల్స్ పంపిణీ చేశారు. వారు మాట్లాడుతూ పదో తరగతి పరీక్షలు చాలా విలువైనవి అని,ఉన్నత చదువుల కోసం పదోతరగతి



ఉత్తీర్ణత అవ్వడం మొదటి మెట్టు అని,విద్యార్థులు భయాన్ని వీడి ప్రశాంతంగా, ధైర్యంగా పరీక్షలు వ్రాయాలి అని వారు అన్నారు. రాష్టంలోనే పదోతరగతి ఉత్తీర్ణతలో మొదటి స్థానం పోనకల్ గ్రామంలో రావాలని కోరారు.ఈ కార్యక్రమంలో మండల ప్రభుత్వ విద్య అధికారి విజయ్ కుమార్ , ప్రభుత్వ పాఠశాల ప్రధాన ఉపాధ్యాయులు,భూతం శ్రీనివాస్, అరవింద్,అప్పయి సాయి తదితరులు పాల్గొన్నారు

## అటల్ జి ఆశయ సాధనకు ప్రతి ఒక్కరు కృషి చేయాలి: ఆకుల విజయ





జనసముద్రం న్యూస్ జిల్లా ప్రతినిధి :
మాజీ ప్రధాని భారతరత్న మాన్యశ్రీ అటల్ బిహారీ వాజ్ పాయ్ జి శత జయంతి ఉత్సవ కార్యాశాల బిజెపి జిల్లా కార్యాలయం లో ఉత్సవాల జిల్లా కన్వీనర్ బడుగు జాంగిర్ గారి అధ్యక్షతన నిర్వహించడం జరిగింది. .
ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా అటల్ బిహారీ శతజయంతి ఉత్సవాల ఉమ్మడి జిల్లా ఇంచార్జ్ బిజెపి రాష్ట్ర కార్యదర్శి ఆకుల విజయ గారు మాట్లాడుతూ యాదాద్రి భువనగిరి జిల్లా ప్రాంతంలో అటల్ జి జీవిత కాలంలో ఈ ప్రాంతంలో ఎక్కడెక్కడ సందర్శించారు జ్ఞాపకాలను సేకరిస్తూ, కవులు కళాకారులు మరియు ఆర్మీలో పని చేసినటువంటి వ్యక్తులను గుర్తించి కార్యక్రమంలో పాల్గొని విధంగా చేయాలని అన్నారు అటల్ జి దేశానికి ఎంతో సేవ చేశారని ప్రధానిగా ప్రవేశపెట్టిన ప్రతి ప్రతి పథకం నిరుపేదలకు చేరిందని ప్రధానమంత్రి గ్రామన సడక్ యోజన పేరుతోప్రతిగ్రామగ్రామానికిరోడ్లు గ్రామపంచాయతీ భవనాలు నిర్మించడం స్వర్ణ చతుర్భుజి మెగా హైవేలు గ్రామాలు అభివృద్ధి జరిగిందని అని అన్నారు అటల్ జి ఆశయ సాధన కోసం ప్రతి కార్యకర్త పనిచేయాలని పిలుపునిచ్చారు
మరియు ఈ కార్యక్రమం అనంతరం అటల్ జీతో కలిసి గతంలో పనిచేసిన వారిని కలవడంలో భాగంగా పులిమామిడి బాలకృష్ణా రెడ్డి, చందా ఈశ్వర్ గుప్తా, సుదగాని శ్రీశైలం, గార్లను మరియు చందుపట్ల రాంగోపాల్రావు , రంగా రాములు వారి కుటుంబ సభ్యులను వారి వారి ఇంటి దగ్గర కలిసి గత జ్ఞాపకాలు మెమరీ వేసుకొని సత్కారం చేయడం జరిగింది
ఈ కార్యక్రమంలో బిజెపి జిల్లా అధ్యక్షులు ఊట్కూర్ అశోక్ గౌడ్ మాట్లాడుతూ అటల్ జి జీవిత చరిత్రను వివరించారు
ఈ కార్యక్రమంలో అటల్ బిహారీ వాజ్ పాయ్ జయంతి ఉత్సవ ల కో కన్వీనర్ లు పట్నం కపిల్, కొప్పుల యాదిరెడ్డి, కే లక్ష్మీనారాయణ, కానుకుంట్ల రమేష్, బిజెపి మాజీ జిల్లా అధ్యక్షులు పాశం భాస్కర్, బిజెపి రాష్ట్ర నాయకులు పోతంశెట్టి రవీందర్, వట్టు పల్లి శ్రీనివాస్ గౌడ్, పడాల శ్రీనివాస్, నల్ల నర్సింగ్ రావు, పట్నం రోజా శ్రీనివాస్, చంద మహేందర్ గుప్తా, సూరి లావణ్య శ్రీనివాస్, చందుపట్ల వెంకటేశ్వరరావు, రత్నపురం బలరాం , రామ గౌడ్, జనపల్లి శ్యాంసుందర్, కాసాని శ్రీనివాస్, రత్నపురం శ్రీశైలం , లింగస్వామి, శ్రీకాంత్, ప్రవీణ్, ఆనంద్ , మంగు నరసింహారావు, భాస్కర్ తదితరులు పాల్గొన్నారు.

## ప్రజా సమస్యలను పట్టించుకోని రాష్ట్ర ప్రభుత్వం


**- రాష్ట్రంలో దిష్టిబొమ్మల నాటకం కొనసాగుతుంది**
**- బిజెపి జిల్లా ప్రధాన కార్యదర్శి బత్తుల లక్ష్మీనారాయణ**




కరీంనగర్(జనసముద్రం న్యూస్):
తెలంగాణలో రేవంత్ రెడ్డి గారి కాంగ్రెస్ పార్టీ ప్రభుత్యం మరియు బిఆర్ఎస్ పార్టీ రెండు చేతులు కలిపి ప్రజలను మోసం చేస్తునరాని బిజెపి జిల్లా ప్రధాన కార్యదర్శి బత్తుల లక్ష్మీనారాయణ అన్నారు. రాష్ట్ర ప్రభుత్వ మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ మరియ శాసన సభ్యుడు జగదీశ్వర రెడ్డిల దిష్టి బొమ్మలను కాంగ్రెస్ నాయకులు దగ్ధం చేయడం ఇటు బిఆర్ఎస్ పార్టీ నేతలు రాష్ట్ర ప్రభుత్వం దిష్టి బొమ్మలను దగ్ధం చేయడం జరుగుతుందే తప్ప ప్రజలకు ఇచ్చినటువంటి ఆరు గ్యారంటీలు అమలుకు నోచుకోవడం లేదు, రైతు రుణమాఫీ పూర్తి చేయకపోవడం, ఇందిరమ్మ ఇళ్లను మంజూరు చేయకపోవడం, వితంతుల ఆసరా పెన్షన్లను మంజూరు చేయకపోవడంలో రేవంత్ రెడ్డి గారి ప్రభుత్వం పూర్తిగా విఫలమైందని, ఇరు పార్టీలు చేసే నాటకాలు ప్రజలు గమనిస్తున్నారని, రాబోయే స్థానిక సంస్థల ఎలక్షన్ లో ప్రజలు కాంగ్రెస్ కు తగిన బుద్ధి చెప్తారని, ఇప్పటికైనా ప్రజలకు ఇచ్చినటువంటి హామీలను తక్షణమే అమలు చేయాలని బిజెపి జిల్లా ప్రధాన కార్యదర్శి బత్తుల లక్ష్మీనారాయణ కోరడం జరిగింది.

## రికార్డు ధర పలికిన కొమ్మినేపల్లి ( పండితాపురం )పశువుల సంత

కామేపల్లి జనసముద్రం మార్చి17: మండలంలోని పండితాపురం (కొమ్మినేపల్లి) గ్రామంలో సోమవారం నిర్వహించిన శ్రీ కృష్ణ ప్రసాద్ పశువుల సంత వేలంపాటను అదే గ్రామానికి చెందిన భుక్యా వీరన్న రు 2కోట్ల 42లక్షల30 వేలకు సంతను కైవసం చేసుకున్నాడు. ఒక సంవత్సర కాలానికి గాను ఈపాట నిర్వహించగా వేలంలో వీరన్నతో పాటు బోడా శ్రీను బానోతు లక్ష్మ పాల్గొన్నారు. అత్యధిక ధరకు పాట పాడిన వీరన్న కు సంత దక్కింది.






ఈ కార్యక్రమంలో డి ఎల్ పి ఓ రాంబాబు. ఎంపీడీవో జి రవీందర్. ఏనుగురో తిరుమలాయపాలెం కామేపల్లి సింగరేణి మండలాల పంచాయతీ అధికారులు జీవి నారాయణ. రవీంద్ర ప్రసాద్. పి ప్రభాకర్ రెడ్డి.పంచాయతీ కార్యదర్శులు. కొమ్మనేపల్లి పంచాయతీ కార్యదర్శి శంకర్. రుక్కీ తండా పంచాయతీ కార్యదర్శి ఎం డి ఫజల్. జి నెహ్రూ. వెంకటేశ్వర్లు నాగేంద్రబాబు తదితరులు పాల్గొన్నారు. ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా కారేపల్లి రూరల్ సిఐ బి తిరుపతి రెడ్డి నేతృత్వంలో కామేపల్లి, ఎస్సై బి సాయికుమార్ సంత పరిసర ప్రాంతాల్లో 144 సెక్షన్ అమలు చేసి ఎప్పటికప్పుడు బందోబస్తును పర్యవేక్షించినారు.

## నేడు జరిగే జేఏసీ సభను విజయవంతం చేయండి. సీనియర్ జర్నలిస్టు వత్తుల రఘుపతి.

మహేశ్వరం, మార్చి 17,
జనసముద్రం న్యూస్ ప్రతినిధి:
నేడు జరిగే జేఏసీ సభను విజయవంతం చేయాలని సీనియర్ జర్నలిస్టు వత్తుల రఘుపతి అన్నారు. మహేశ్వరాన్ని ఫ్యూచర్ సిటీలో కలపాలనికోరుతూనేడు ఉదయం మంగళవారం పద్మశాలి సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షుడు కర్నాటి మనోహర్ బిల్డింగులో జరిగే సమావేశానికి రాజకీయాలకతీతంగా ప్రతి ఒక్కరు పాల్గొనాలని ఆయన తెలిపారు. ఉదయం 10 గంటలకు జరిగే సమావేశానికి ప్రతి ఒక్కరు పాల్గొని ఈ సభను విజయవంతం చేయాలని ఆయన ఒక ప్రకటనలో కోరారు. అనంతరం భోజన సదుపాయం కలదు.



## హుజురాబాద్ బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షురాలుగా ఆలేటి సుశీల నియామకం



జనసముద్రం న్యూస్:(మార్చి 17)హుజురాబాద్.
హుజురాబాద్ బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షురాలుగా పట్టణానికి చెందిన ఆలేటి సుశీలను నియమిస్తూ జిల్లా మహిళా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షురాలు కర్ర సత్య ప్రసన్నారెడ్డి ఉత్తర్వులు జారీ చేశారు.తెలంగాణ రాష్ట్ర మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు సునీత మొగలి రావు ఆదేశాల మేరకు హుజురాబాద్ బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షురాలిగా ఆలేటి సుశీలను నియమిస్తూ ఉత్తర్వులు జారీ చేయడం జరిగిందన్నారు.మహిళా కాంగ్రెస్ సంస్థను మరింత బలోపేతం చేయడానికి మరియు దానిని మరింత ఉత్సాహంగా చేయడానికి మీరు మీ శాయశక్తులా కృషి చేస్తారని నేను ఖచ్చితంగా అనుకుంటున్నాను అని వారు ఉత్తర్వులో పేర్కొన్నారు.కాగా ఆలేటి సుశీల కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇన్చార్జ్ వోడితల ప్రణవ్ చేతుల మీదుగా నియామక పత్రాన్ని అందుకోగా సుశీల కు ప్రణవ్ అభినందనలు తెలిపారు. కాగా తన నియామకానికి సహకరించిన నియోజకవర్గ ఇన్చార్జ్ వోడితల ప్రణవ్,జిల్లా అధ్యక్షురాలుకు,రాష్ట్ర అధ్యక్షురాలికి,జిల్లా మంత్రులకు, సుశీల కృతజ్ఞతలు తెలిపారు.



# రెండు లక్షల రుణమాఫీ చేసిన ఘనత సీఎం రేవంత్ రెడ్డిదే.

- రైతు పక్షపాతి కాంగ్రెస్ ప్రభుత్వం.
- రైతుల త్యాగాల ఫలితమే పరిశ్రమలు.
- ఐటీ శాఖ మంత్రి దుద్దిల్ల శ్రీధర్ బాబు.



మహేశ్వరం, మార్చి 17,
జనసముద్రం న్యూస్ ప్రతినిధి:

రైతులకు రెండు లక్షల రుణమాఫీ చేసిన ఘనత కాంగ్రెస్ ప్రభుత్వానికే దక్కుతుందని ఐటి శాఖ మంత్రి, జిల్లా ఇన్చార్జి మంత్రి దుద్దిల్ల శ్రీధర్ బాబు అన్నారు. సోమవారం మహేశ్వరం మార్కెట్ కమిటీ పదవీ ప్రమాణ స్వీకారానికి ప్రభుత్వ విప్ మహేందర్ రెడ్డి, నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్, మాజీ ఎమ్మెల్యే కిచ్చన్న గారి లక్ష్మారెడ్డి తో కలిసి ఆయన ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా జరిగిన సభలో ఆయన మాట్లాడుతూ.. రైతుల పక్షపాతిగా సీఎం రేవంత్ రెడ్డి నాయకత్వంలో కాంగ్రెస్ ప్రభుత్వం పని చేస్తుందని ఆయన అన్నారు. దేశంలో ఎక్కడ లేని విధంగా తెలంగాణలో 2 లక్షల రుణమాఫీ చేయడం జరిగిందని ఆయన పేర్కొన్నారు. కొన్ని సాంకేతిక ఇబ్బందుల వల్ల కొంతమంది రైతులకు రుణమాఫీ కాలేకపోయిందని వాటిని త్వరలోనే భర్తీ చేస్తామని ఆయన చెప్పారు. కాంగ్రెస్ ప్రభుత్వం పై టిఆర్ఎస్ పార్టీ నాయకులు దుష్ప్రచారానికి పాల్పడుతున్నారని ఆయన ధ్వజమెత్తారు. ప్రజలు వాటిని నమ్మవద్దని ఆయన సూచించారు. రైతులకు సన్నవడ్లకు 500 రూపాయల బోనస్ చెల్లించడం జరుగుతుందని అన్నారు. ఒక కొత్త టెక్నాలజీ ద్వారా రైతులకు న్యాయంచేసేవిధంగాప్రణాళికలు జరుగుతున్నాయని ఆయన చెప్పారు. రంగారెడ్డి జిల్లాకు గోదావరి నది జలాలను అంబేద్కర్ ప్రాణహిత పేరు మీద అప్పటి వైఎస్ ప్రభుత్వంలో ప్రారంభిస్తే నేడు టిఆర్ఎస్ పార్టీ దానిని చేపట్టకుండా కాళేశ్వరం ప్రాజెక్టును కట్టిందని ఆయన తెలిపారు. గత టిఆర్ఎస్ ప్రభుత్వం కాళేశ్వరం ప్రాజెక్టు పేరుతో వేల కోట్ల రూపాయల నిధులను దుర్వినియోగం చేశారని ఆయన ధ్వజమెత్తారు. రంగారెడ్డి జిల్లా ప్రజలకు రైతులకు తాగు, సాగునీరు అందించేందుకు ప్రభుత్వం కృత నిశ్చయంతో ఉందని ఆయన అన్నారు. రంగారెడ్డి జిల్లాలో రైతులు ప్రభుత్వానికి ఇచ్చిన భూముల వల్ల, వారి త్యాగాల ఫలితంగా నేడు కంపెనీలను తీసుకురాగలిగామని ఆయన పేర్కొన్నారు. భూములు కోల్పోతున్న రైతులకు కాంగ్రెస్ ప్రభుత్వం తగు న్యాయం చేస్తుందని ఆయన చెప్పారు. నియోజకవర్గం అభివృద్ధికి కేఎల్ఆర్ ఎంతో కృషి చేస్తున్నారని మంత్రి కొనియాడారు. వ్యవసాయ రంగానికి కాంగ్రెస్ ప్రభుత్వం పెద్దపీట వేస్తుందని ఆయన చెప్పారు.నూతనంగా ఏర్పడిన వ్యవసాయ మార్కెట్ కమిటీ రైతులకు న్యాయం చేసే విధంగా చూడాలని ఆయన సూచించారు. కేఎల్ఆర్ నాయకత్వంలో మంత్రి దుద్దిల్ల శ్రీధర్ బాబు కు కాంగ్రెస్ పార్టీ నాయకులు ఘన స్వాగతం పలికారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గం నాయకులు దేప భాస్కర్ రెడ్డి, మాజీ జెడ్పీ చైర్ పర్సన్ తీగల అనిత హరినాథ్ రెడ్డి,మార్కెట్ కమిటీ చైర్మన్ కృష్ణా నాయక్, వైస్ చైర్మన్ సిహెచ్ యాదయ్య, తాసిల్దార్ సైదులు జిల్లా మార్కెటింగ్ అధికారి మహమ్మద్ రియాజ్ , సెక్రటరీ శ్రీనివాస్ మాజీ ఎంపీపీలు రఘు మారెడ్డి, సునీత అంధ్యానాయక్, ఏనుగు జంగారెడ్డి, బొక్క జంగారెడ్డి డైరెక్టర్లు పుష్ప, ప్రశాంత్ కుమార్, యుగంధర్, విష్ణువర్ధన్ రెడ్డి, వెంకట్ రెడ్డి, జావేద్, బిక్షపతి, పాండురంగారెడ్డి, శివగల్ల యాదయ్య, ధన్పాల్ రెడ్డి, పిట్టల పాండు నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ నాయకులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# ప్రభుత్వ భూమిలో ఇల్లు లేని పేదలకు ఇండ్ల స్థలాలు ఇచ్చి ఇందిరమ్మ ఇండ్లు నిర్మించాలి





- రాయరావుపేటలోని సర్వే నెంబర్ 30,31 భూమిలో అర్ధరాత్రి మట్టిని తొవ్వుకెళ్ళుతున్న మట్టి మాఫియాపై చర్యలు తీసుకోవాలి
- సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు కోమటిరెడ్డి చంద్రారెడ్డి

యాదాద్రి భువనగిరి జిల్లా
(మార్చి. 17)జనసముద్రం న్యూస్

బీబీనగర్ మండలం రాయరావుపేటలోని సర్వే నెంబర్ 178 ప్రభుత్వ భూమిలో ఆ గ్రామంలో ఇంటి జాగా లేని పేదలకు ఇంటి స్థలం కేటాయించి, ఇందిరమ్మఇండ్లను నిర్మాణం చేయాలని అదేవిధంగా రాయరావుపేటలోని సర్వే నెంబర్ 30,31 భూమిలో అర్ధరాత్రి మట్టిని తొవ్వుకెళ్ళుతున్న మట్టి మాఫియాపై చర్యలు తీసుకోవాలని సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు కోమటిరెడ్డి చంద్రారెడ్డి ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.ఈ మేరకు సోమవారం రోజున బీబీనగర్ ఎమ్మార్వో ఆఫీస్ వద్ద సిపిఎం పోరుబాటలో భాగంగా ధర్నా నిర్వహించి,ఎమ్మార్వో శ్రీధర్ కు వినతి పత్రం ఇచ్చారు.అనంతరం భువనగిరిఆర్డీవో ఆఫీస్ లో ఆర్డీవో కృష్ణారెడ్డికి, అదేవిధంగా జిల్లా కలెక్టరేట్ లో కలెక్టర్ హనుమంతరావుకు పై రెండు అంశాలపై వినతిపత్రాలు ఇచ్చారు.ఈ సందర్భంగా చంద్రారెడ్డి మాట్లాడుతూ 1999లో తెలుగుదేశం ప్రభుత్వం ఉన్నప్పుడు రాయరావుపేట లోని సర్వే నెంబరు 178 లో పేదలకు ఇళ్ల పట్టాలు ఇచ్చారు.మౌలిక సదుపాయాలుప్రభుత్వం ఏర్పాటు చేయకపోవడంతో అప్పుడుఇండ్ల నిర్మాణం చేపట్టలేకపోయారు.

అప్పటినుండి అధికారులకు,ప్రజాప్రతినిధులకు ఎన్నిసార్లు విన్నవించుకున్నా సమస్య పరిష్కారం కానందున 2021లో బిఆర్ఎస్ ప్రభుత్వం ఉన్నప్పుడు అధికారులు ప్రజాప్రతినిధుల దృష్టికి తీసుకెళ్లిగుడిసెలు వేద్దామని అనుకున్న సమయంలో అప్పటిఎమ్మెల్యే ఫైళ్ల శేఖర్ రెడ్డి అక్కడ పేదలందరికీ డబుల్ బెడ్ రూమ్ ఇండ్లు నిర్మాణం చేసి ఇస్తామని హామీ ఇచ్చారు.ఇచ్చిన హామీ ప్రకారం ఇట్టి స్థలంలో డబుల్ బెడ్ రూమ్ ఇండ్లు నిర్మాణం చేస్తామని బోర్డు నాటారు తప్ప,డబుల్ బెడ్ రూమ్ ఇండ్లు నిర్మాణం చేయలేదన్నారు.ప్రస్తుతం ఉన్న కాంగ్రెస్ ప్రభుత్వం ఇల్లు లేని పేదలందరికీ ఇందిరమ్మ ఇండ్లు నిర్మాణం చేసి ఇస్తామని ఎన్నికల మేనిఫెస్టోలో పెట్టి ప్రభుత్వం ఏర్పడ్డాక ప్రజాపాలన సందర్భంగా ఏర్పాటు చేసిన రాయరావుపేట గ్రామసభలో దరఖాస్తులు పెట్టుకున్న వారిలో మొదటి విడతగా సొంత జాగా ఉన్న వాళ్లకి ఇందిరమ్మ ఇండ్లు మంజూరు చేసిందని అన్నారు.ఇంటి స్థలం లేని పేదలు ఆందోళనకు గురవుతున్న పరిస్థితుల్లో సిపిఎం పోరుబాటలో భాగంగా ఆదివారం రోజున అట్టి ప్రభుత్వ భూమిలో గుడిసెలు వేసుకున్నారన్నారు.విషయం తెలుసుకున్న బీబీనగర్ఎమ్మార్వో,ఎస్సై తో పాటు రెవెన్యూ,పోలీసు సిబ్బందివచ్చి వేసిన గుడిసెలను తొలగించారన్నారు. ఈ రోజున రెవెన్యూ అధికారులు ఎమ్మార్వో నుంచి కలెక్టర్ వరకు రాయరావుపేట పేదలకు సంబంధించిన సమస్యను వివరించి వినతి పత్రాలు సమర్పించామన్నారు.ఈ సందర్భంగా రెవిన్యూ అధికారులు మాట్లాడుతూ మొదటి విడతగా నియోజకవర్గానికి 3500 ఇండ్లు మంజూరు అయ్యాయని,వచ్చే ఏప్రిల్ నుండి మరో 3500 ఇండ్లు మంజూరు కానున్నాయని,రెండో విడతలో రాయరావుపేటలో ప్రభుత్వ భూమి ఉన్నది కనుక సొంత జాగా లేని పేదలందరికీ అక్కడ కేటాయించి ఇందిరమ్మ ఇండ్లు నిర్మాణం చేపడతామని హామీ ఇచ్చారని తెలిపారు.

ఈ కార్యక్రమంలో సిపిఎం మండల కార్యదర్శి గాడి శ్రీనివాస్,మండల కార్యదర్శివర్గ సభ్యులు ఒవల్దాస్ సతీష్,గద్దెరాజు,గద్దెయాదగిరి,శివాని,విజయ, పోరు బోతుల అనూష,రంగ శారద,రంగ చిత్తం కుమార్,గాడి కృష్ణ,పోరుబోతుల గణేష్,పసుపుల అరుణ్,బండ యాదగిరి,గంగదారి కృష్ణ,సతీష్ తదితరులు పాల్గొన్నారు.

రాయరావుపేటలోని సర్వేనెంబర్ 30, 31 భూమిలో అర్ధరాత్రి మట్టిని తొవ్వుకెళ్ళుతున్న మట్టి మాఫియాపై చర్యలు తీసుకోవాలి

రాయరావుపేటలోని సర్వే నెంబర్ 30, 31 భూమిలో అర్ధరాత్రి మట్టి తోవ్వుకెళ్ళుతున్న మట్టి మాఫియా పై చర్యలు తీసుకోవాలని సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు కోమటిరెడ్డి చంద్రారెడ్డి ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. 50 సంవత్సరాల క్రితం పై సర్వే నెంబర్లలో రాయరావుపేట, జమీలాపేట గ్రామాలకు చెందిన ఆరుగురు గొర్ల కాపరులకు గొర్రెలు, మేకలు మేపుకోవడం కోసం పట్టాలిచ్చిందని గుర్తు చేశారు. అట్టి భూమి నుండి అర్ధరాత్రి దొంగ చాటున 15,20 లారీలను పెట్టి తెల్లవారుజాము వరకు 60,70 ట్రిప్పులు మట్టిని తొవ్వుకెళ్ళుతున్న పరిస్థితి ఉందన్నారు.అడ్డము వచ్చిన వారిని బెదిరిస్తూ మాకు ప్రభుత్వ పెద్దల అండ ఉందని,వారికే ఈ మట్టిని చేరవేస్తున్నామని దబాయిస్తున్నారని అన్నారు.ఆదివారం రాత్రి 11 గంటల సమయంలో మా పార్టీ మండల కార్యదర్శి గాడి శ్రీనివాస్,మట్టి తవ్వకం వల్ల నష్టపోతున్న పక్క భూమి రైతులు కలిసి మట్టి లోడు లారీలను అడ్డుకోవడం జరిగిందన్నారు.ఆ సమయంలో ఎమ్మార్వో ఫోన్ లేపకపోవడం అనుమానాలకు తావిస్తుందని తెలిపారు.ఎందుకంటే అంతకు గంట ముందు శ్రీనివాస్ జరుగుతున్న విషయాన్ని ఎమ్మార్వో తో మాట్లాడాడు.మీరు వెళ్లి అడ్డుకోండి పోలీసులకు ఫోన్ చేశాను.పోలీస్ వెహికల్ వస్తుందని చెప్పారు.తీరా అక్కడికి వెళ్లి మట్టి లారీలను ఆపి వారితో వాగ్వివాదం జరుగుతున్న సమయంలో ఫోన్ చేసినప్పుడు ఎమ్మార్వో స్పందించలేదన్నారు.ఎమ్మార్వో చెప్పినట్లుగా పోలీస్ వెహికల్ రాలేదని అన్నారు.రెండు మీటర్ల లోతుకు పైగా మట్టి మాఫియా మట్టిని తొవ్వుకొని పోయిందన్నారు.ఇదంతా జరుగుతుంటే రెవెన్యూ డిపార్ట్మెంట్ గాని,పోలీస్ డిపార్ట్మెంట్ గాని,మైనింగ్ డిపార్ట్మెంట్గానిపట్టించుకోకపోవడందారుణమన్నారు .ఇప్పటికైనా సంబంధిత అధికారులు జోక్యం చేసుకొని మట్టి మాఫియా ఆగడాలను అరికట్టాలని, మట్టి తవ్వకాలను నిలిపివేయాలని డిమాండ్ చేస్తున్నామని అన్నారు.ఈ కార్యక్రమంలో సిపిఎం మండల కార్యదర్శి గాడి శ్రీనివాస్,మండల కార్యదర్శి వర్గ సభ్యులు ఒవల్దాస్ సతీష్,బండ యాదగిరి తదితరులు పాల్గొన్నారు.

# రైతు సమస్యలు పరిష్కరించడంలో ప్రభుత్వం విఫలం




సమావేశంలో మాట్లాడుతున్న గోవిందరావు

కామేపల్లి జనసముద్రం మార్చి17 :

తెలంగాణ రాష్ట్రంలో రైతు సమస్యలను పరిష్కరించడంలో కాంగ్రెస్ ప్రభుత్వం పూర్తిగా విఫలం చెందిందని తెలంగాణ రాష్ట్ర రైతు సంఘం జిల్లా అధ్యక్షులు గోండపర్తి గోవిందరావు అన్నారు. మండల పరిధిలోని తాళ్ళగూడేం గ్రామంలో రైతు సంఘం కామేపల్లి, కారేపల్లి మండలాల మహాసభ సోమవారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వస్తే రైతులకు సంక్షేమ పథకాలు అమలు చేస్తామని మాయమాటలు చెప్పి అధికారంలోకి వచ్చిన తర్వాత రైతుల సమస్యలను పరిష్కరించటం లో విఫలం చెందినట్లు పేర్కొన్నారు. రైతులకు రుణమాఫీ చేయడంలో ప్రభుత్వం నిర్లక్ష్యంగా వ్యవహరిస్తుందని ఆవేదన వ్యక్తం చేశారు. తక్షణమే రైతు సంక్షేమ పథకాలను అమలు చేసి ప్రతి రైతుకు పాస్ పుస్తకాలు అందించి రైతు భరోసా సక్రమంగా అమలు చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సిపిఐ పార్టీ మండల కార్యదర్శి పుచ్చకాయల వెంకటేశ్వర్లు, రైతు సంఘంనాయకులుబండిశీను, ప్రభాకర్, సత్యనారాయణ, పుచ్చకాయల వెంకటకృష్ణ, మండల నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# రాష్ట్ర ప్రభుత్వం యూనివర్సిటీల పై కేంద్ర ప్రభుత్వ పెత్తనం ఎందుకు..?

## పిడిఎస్యు జిల్లా ప్రధాన కార్యదర్శి బానోత్ దేవేందర్.



మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి
జనసముద్రం న్యూస్ మార్చి 17

మహబూబాబాద్ జిల్లాలో నూతన జాతీయ విద్యా విధానం (2020) పేరుతో ఎస్సీ ఎస్టీ బీసీ మైనార్టీ వర్గాల విద్యార్థులకు ఉన్నత విద్యను దూరం చేసే మనువాద బిజెపి పుట్రలను వ్యతిరేకించండి.

మహబూబాద్ జిల్లా గవర్నర్ వ్యవస్థను అడ్డుపెట్టుకొని విసి నియమకాల్లో జోక్యం చేసుకోవడం అంటే రాష్ట్రాల స్వయంప్రతిపాదిని కాలరాయడమేనని పిడిఎస్యు జిల్లా ప్రధాన కార్యదర్శి బానోత్ దేవేందర్ ఆరోపించారు. నూతన విద్యా విధానం (2020) పేరుతో ఎస్సీ ఎస్టీ బీసీ , మైనార్టీ వర్గాల విద్యార్థులకు ఉన్నత విద్యను దూరం చేసే మనువాద బిజెపి కుట్రలను వ్యతిరేకిస్తూ 20నా శాతవాహన యూనివర్సిటీ, 26 పాలమూరు యూనివర్సిటీ, 27 ఉస్మానియా యూనివర్సిటీ లలో జరిగే యూనివర్సిటీల రాష్ట్ర సదస్సులను జయప్రదం చేయాలని కోరుతూ రాష్ట్ర సదస్సుల పోస్టర్లను సోమవారం మహబూబాబాద్ జిల్లా కేంద్రంలో ఆవిష్కరించడం జరిగింది. ఈ సందర్భంగా పిడిఎస్యు జిల్లా ప్రధాన కార్యదర్శి బానోత్ దేవేందర్ మాట్లాడుతూ.... గత 15లో బిజెపి పాలనలో ప్రభుత్వ యూనివర్సిటీల అభివృద్ధికి యు జె సి ఇచ్చే గ్రాంట్స్ ను 80 శాతానికి పైగా తగ్గించింది. అలాగే ఎస్సీ ఎస్టీ బీసీ విద్యార్థులకు ఇచ్చే యు జె సి ఫెలోషిప్ లను స్కాలర్షిప్ లను అందించకుండా బడ్జెట్లో భారీగా కోతలు విధించింది. దేశవ్యాప్తంగా యూనివర్సిటీలలో విద్యను అభ్యసించే దళిత గిరిజన మైనార్టీ వర్గాల విద్యార్థులపై దాడులు,రెస్టికెట్లు వేధింపులు, వివక్షత కొనసాగుతుందని ఆయన అన్నారు.. పేద దళిత గిరిజన వర్గాల విద్యార్థులను యూనివర్సిటీ క్యాంపస్ లోకి రాకుండా అడ్డుకుంటుందని వివరించారు. ఈ కార్యక్రమంలో పీడిఎస్యు నాయకులు నవీన్, సాగర్, విక్రమ్, సందీప్, ప్రవీణ్, శ్రీను, భరత్, తదితరులు పాల్గొన్నారు.

# చదువే మనిషిని ఉన్నత శిఖరాలకు చేరుస్తుంది.

## శంతన్ రామరాజు జాతీయ బీసీ సంక్షేమ సంఘం రాష్టకార్యదర్శి, కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు.



మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి
జనసముద్రం న్యూస్ మార్చి 17

మహబూబాబాద్ జిల్లాలో ప్రభుత్వ జిల్లాపరిషత్ హైస్కూల్, శనిగపురం.చదువే మనిషిని ఉన్నత శిఖరాలకు చేరుస్తుందని జాతీయ బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర కార్యదర్శి, కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు శంతన్ రామరాజు అన్నాడు. సోమవారంనాడు శనిగపురం జిల్లాపరిషత్ హైస్కూల్లో పదోతరగతి విద్యార్థుల వీడ్కోలు కార్యక్రమం పాఠశాల ప్రధానోపాధ్యాయులు దాశరథి శ్రీధర్ అధ్యక్షతన ఘనంగా జరిగింది.

ఈకార్యక్రమానికి ముఖ్యఅతిథిగా విచ్చేసిన శంతన్ రామరాజు మాట్లాడుతూ ప్రైవేటు పాఠశాలకు దీటుగా ప్రభుత్వ పాఠశాలల్లో మౌళికవసతుల కల్పనతో పాటు నాణ్యమైన విద్యను అందించడానికి ప్రభుత్వం తీవ్రంగా కృష్గి చేస్తోందన్నారు. శనిగపురం పాఠశాలలో పోయినేడు పదోతరగతి పరీక్షల్లో నూరుశాతం విజయం సాధించడం గొప్పవిషయమన్నారు. జిల్లాలో ఎక్కడాలేని విధంగా విద్యార్థులకు జూమ్ క్లాసుల ద్వారా ఉదయం 4 గంటలకే నిద్రలేపి స్టడీ క్లాసులు నిర్వహించడం విద్యార్థులపట్లఉపాధ్యాయులచిత్తశుద్ధినితెలుయజేస్తోందని కొనియాడారు.

విద్యార్థులు చదువుతోపాటు సమయపాలన, ఆర్థిక క్రమశిక్షణ లాంటి ఉత్తమ లక్షణాలను అలవర్చుకోవాలని సూచించారు. తద్వారా తల్లిదండ్రుల కలలను, చదువు చెప్పిన గురువుల గౌరవాన్ని, మన ఆశయాలను నిజం చేసుకోవచ్చని హితవు పలికారు. పెద్దలపట్ల, సమాజం పట్ల, దేశంపట్ల ఎప్పుడూ ప్రేమను కనబరుస్తూ ముందుకెళ్లాలని అన్నారు. మనం చదివినా, ఆడినా, పాడినా ఏపనిచేసినా ఒక లక్ష్యాన్ని నిర్దేశించుకొని ముందుకెళ్లాలని ఉద్బోధించాడు. నీడకు భౌతిక రూపం లేకపోయినా అది మనల్ని వెన్నంటే ఉంటుందని అలాగే ఉన్నత చదువుకు భౌతిక రూపం లేకపోయినా మన జీవితాన్ని నిర్దేశిస్తుందని అన్నాడు. ఆడుతూపాడుతూ పదోతరగతి పూర్తిచేసుకుంటున్న విద్యార్థులు ఇకనుండి తమభవిష్యత్తును తామే డిజైన్ చేసుకోవాలన్నారు. ఏదేమైనా శనిగపురం ప్రభుత్వ పాఠశాల చదువు, సంస్కారం, ఉత్తమ ఫలితాల్లో మానుకోట జిల్లాకే తలమానికంగా ఉంటుందన్నారు. విద్యార్థులపట్ల అమిత శ్రద్ధాసక్తులు కనబరుస్తున్న అధ్యాపక బృందాన్ని అభినందించారు.అనంతరంనూరురుశాతం హాజరుపట్టిక సాధించినవిద్యార్థులకు జ్ఞాపిక అందజేశారు.

ఈసందర్భంగా 10/10 మార్కులు సాధించిన విద్యార్థులకు కరతాలధ్వనుల మధ్య ఐదువేల రూపాయల పారితోషకం ప్రకటించారు.

ఇంకా ఈకార్యక్రమంలో పాఠశాల అధ్యాపక సిబ్బంది జి. వెంకన్న, చాగంటి ప్రభాకర్, బి. వెంకన్న, చైతన్య, పర్వతాలు, మంజులతో పాటు అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీ చైర్మన్ విద్యార్థినీ విద్యార్థులు పాల్గొన్నారు.

# విద్యుత్ బకాయిలను విడుదల చేయాలని మంత్రి పొన్నంకు కోలిపాక లక్ష్మణ్ విజ్ఞప్తి

## – వృత్తిదారుల అయోమయంలో అధికారుల ఒత్తిడి: గోపి రజక



జనసముద్రం న్యూస్:(మార్చి 17) హుజురాబాద్.

తెలంగాణ రాష్ట్రంలోని రజక వృత్తిదారులు 250 యూనిట్ల ఉచిత విద్యుత్ బిల్లుల కోసం విద్యుత్ శాఖ అధికారుల ఒత్తిడికి గురవుతూ అయోమయంలో ఉన్నారని,తక్షణమే గతంలో కేటాయించిన రూ.150 కోట్లు విడుదల చేసి సహాయపడాలని తెలంగాణ రజక రిజర్వేషన్ సమితి రాష్ట్ర నాయకులు కోరారు.ఈ నేపథ్యంలో,సోమవారం హైదరాబాదులోని మినిస్టర్ క్వార్టర్స్లో బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ను కలుసుకుని మెమోరాండం అందజేశారు.ఈ సమావేశంలో రాష్ట్ర అధ్యక్షుడు గోపి రజక,రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కోలిపాక లక్ష్మణ్, రాష్ట్ర ఉపాధ్యక్షుడు సాంబరాజు కుమార్,మేడ్చల్ జిల్లా అధ్యక్షుడు శాగంటి వెంకటేష్,కాప్ర మండల అధ్యక్షుడు పొలాస సాయికుమార్ పాల్గొన్నారు.ఈ సందర్భంగా కోలిపాక లక్ష్మణ్ మాట్లాడుతూ, విద్యుత్ శాఖ అధికారులు బకాయిల చెల్లింపునకు వృత్తిదారులపై ఒత్తిడి పెంచుతున్నారని ఆందోళన వ్యక్తం చేశారు.అయితే గతంలో కేటాయించిన నిధులను విడుదల చేయడం ద్వారా సమస్య పరిష్కారమవుతుందన్నారు.బీసీ సంక్షేమ మంత్రి పొన్నం ప్రభాకర్ గత ప్రభుత్వ ఉచిత విద్యుత్ పథకాన్ని కొనసాగించడంలో ఎలాంటి అవాంతరాలు రానివ్వమని హామీ ఇచ్చిన విషయాన్ని ఆయన గుర్తు చేశారు.అదనంగా రాష్ట్రంలోని రజక వృత్తిదారుల అభివృద్ధి కోసం ప్రతి కుటుంబానికి రూ. 2 లక్షలు ఎలాంటి బ్యాంక్ షరతులు లేకుండా అందించాలని కోరారు. దీనిపై మంత్రి పొన్నం ప్రభాకర్ సానుకూలంగా స్పందించి ఉచిత విద్యుత్ విషయంలో వృత్తిదారులకు ఇబ్బందులు కలిగితే తన దృష్టికి తీసుకురావాలని సూచించారు.బీసీ మంత్రివర్యులు సానుకూలంగా స్పందించినందుకు రాష్ట్ర కమిటీ తరపున కృతజ్ఞతలు తెలియజేశారు.

